ప్రజాశక్తి
ఆదివారం 7 జూలై 2024 8 పేజీలు





ఎన్‌టిఆర్ కృష్ణా

నేడు ఇపిఎఫ్ఓ, ఇఎస్ఐసి పరీక్షలు

● ఏర్పాట్లు పూర్తి ● 25 పరీక్షా కేంద్రాలు ● 7,834 మంది అభ్యర్థులు

ప్రజాశక్తి - విజయవాడ : ఈపీఎఫ్‌వో-పర్సనల్ అసిస్టెంట్, ఈఎస్ఐసీ నర్సింగ్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) ఆధ్వర్యాన ఆదివారం నిర్వహించే పరీక్షలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. విజయవాడలో తొమ్మిది కేంద్రాల్లో ఈపీఎఫ్‌వో, 16 కేంద్రాల్లో ఈఎస్ఐసీ పరీక్షలను నిర్వహించనున్నారు. ఈపీఎఫ్‌వో పరీక్షకు 2,401, ఈఎస్ఐసీ పరీక్షకు 5,433 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. ఉదయం 9.30 నుంచి 11.30 గంటల వరకు ఈపీఎఫ్‌వో-పర్సనల్ అసిస్టెంట్ పరీక్ష, మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు ఈఎస్ఐసీ నర్సింగ్ ఆఫీసర్ పరీక్ష జరుగుతాయి. 25 మంది లైజన్ కమ్ రూట్ అధికారులు, 25 మంది సూపర్‌వైజర్లు, 25 మంది సహాయ సూపర్‌వైజర్లు ఈ పరీక్షలను పర్యవేక్షించనున్నారు. పరీక్షల నిర్వహణపై ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన ఇప్పటికే సమీక్ష నిర్వహించి సంబంధత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో యూపీఎస్సీ పరిశీలకులు అశోక్ కుమార్, డీఆర్‌వో వి.శ్రీనివాసరావుతో కలిసి లైజన్ కమ్ రూట్ ఆఫీసర్లు, పరీక్షా కేంద్రాల సూపర్ వైజర్లు, సహాయ సూపర్ వైజర్లు తదితరులతో ఈ సమావేశం జరిగింది. పరీక్ష నిర్వహణకు పూర్తిస్థాయిలో చేయాల్సిన ఏర్పాట్లపై సూచనలు చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ సృజన మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల వద్ద అవసరం మేరకు పటిష్ట బందోబస్తు, భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖను, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని వైద్య, ఆరోగ్య శాఖను, విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ఆయా రూట్లలో అదనపు బస్సులను నడపాలని ప్రజా రవాణా అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద సీసీటీవీల నిఘాకు, 144 సెక్షన్ అమలుకు చర్యలు తీసుకోవాలన్నారు.

రేపటి నుండి ఉచితంగా ఇసుక



ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

ప్రజాశక్తి - విజయవాడ, కలెక్టరేట్ (కృష్ణా) : ఉచిత ఇసుక విధానాన్ని ఈనెల 8వ తేదీ నుండి పటిష్టంగా అమలుచేసేందుకు అధికారులు సన్నద్ధమయ్యారు. ఎన్‌టిఆర్ జిల్లాలో ఇప్పటికే స్టాక్ పాయింట్లలో నిల్వ ఉంచిన ఇసుక వివరాలను అధికారులు వెల్లడించారు. పెండ్యాల స్టాక్‌యార్డులో 29,672 టన్నులు, మాగల్లులో 54,549 టన్నులు, కొడవటికల్లులో 14,570 టన్నులు, అల్లూరుపాడులో 4,560 టన్నులు, అనుమంచిపల్లిలో 85,230 టన్నులు, పోలంపల్లిలో 1,383 టన్నులు, కీసరలో 2,24,555 టన్నులు, మోగులూరు స్టాక్‌యార్డులో 1,39,865 టన్నుల మేర ఇసుక అందుబాటులో ఉన్నట్లు ప్రకటించారు. ఉచిత ఇసుక విధానం అమలుకు ఇప్పటికే జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు. రోజూ ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు స్టాక్‌యార్డులో పనిచేస్తాయి. ఒక్కో వినియోగదారునికి రోజుకు గరిష్టంగా 20 టన్నుల వరకు అనుమతి ఇవ్వనున్నారు. మొదట వచ్చిన వారికి మొదట ప్రాతిపదికన సరఫరా చేస్తారు. వినియోగదారులే సొంతంగా వాహనాన్ని సమకూర్చుకోవాల్సి ఉంటుంది. ఇసుక తవ్వకం, లోడింగ్, స్టాక్‌యార్డ్‌కు రవాణా, ర్యాంపు నిర్వహణ, చట్టబద్ధ పన్నులు, లెవీలకు మాత్రమే నామమాత్రంగా వినియోగదారుల నుంచి వసూలు చేస్తారు. ఈమొత్తం నేరుగా జిల్లా, మండల పరిషత్తులు, పంచాయతీలకు వెళ్తుంది. స్టాక్ యార్డుల్లో అందుబాటులో ఉన్న ఇసుక వివరాలు డీఎంజీ వెబ్‌సైట్లో అందుబాటులో ఉంచుతున్నారు. స్టాక్ పాయింట్ల వద్ద సీసీ టీవీ కెమెరాల నిఘా ఉంచుతున్నారు. జిల్లాస్థాయి ఇసుక కమిటీ (డీఎల్ఎస్‌సీ) నిర్ణయించిన ధరలను యార్డుల వద్ద ప్రదర్శిస్తారు. డిమాండ్, సరఫరాకు అనుగుణంగా (మిగతా 2లో)

వివిధ స్టాక్ పాయింట్లలో అందుబాటులో ఉన్న ఇసుక (క్యూబిక్ మీటర్లు)

1. పెండ్యాల (కంచికచర్ల మండలం) : 19,781
2. మాగల్లు (నందిగామ మండలం) : 36,366
3. కొడవటికల్లు (చందర్లపాడు మండలం) : 9,713
4. అల్లూరుపాడు (వత్సవాయి మండలం) : 3,040
5. అనుమంచిపల్లి (జగ్గయ్యపేట మండలం) : 56,820
6. పోలంపల్లి (వత్సవాయి మండలం) : 922
7. కీసర (కంచికచర్ల మండలం) : 1,49,703
8. మొగులూరు (కంచికచర్ల మండలం) : 93,243

మద్యం మత్తులో ఎస్ఐపై దాడి

తలకు తీవ్ర గాయం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం

మద్యం మత్తులో ఓ యువకుడు ఎస్ఐపై దాడి చేసిన ఘటన ఎన్‌టిఆర్ జిల్లా రెడ్డిగూడెం ప్రాంతంలో చోటుచేసుకుంది. రెడ్డిగూడెం - కుదప రహదారి పక్కన శనివారం రాత్రి కొంతమంది యువకులు మద్యం సేవిస్తుండగా, రెడ్డిగూడెం ఎస్ఐ గోవిందు వారిని అదుపులోకి తీసుకొని స్థానిక పోలీసుస్టేషన్‌కు తీసుకెళ్లారు. ఎస్ఐ తన ఛాంబర్లో డ్రంక్ అండ్ డ్రైవ్ మిషన్తో వారిని పరీక్షిస్తుండగా, మద్యం మత్తులో ఉన్న విస్సంపల్లి సాల్మన్ ప్రతిఘటించాడు. టేబుల్‌పై ఉన్న మూడు సింహాల చెక్కతో ఎస్ఐ తలపై బలంగా కొట్టాడు. దీంతో ఎస్ఐ తలకు తీవ్రగాయమై రక్తస్రావం జరిగింది. దీంతో పోలీసు సిబ్బంది అప్రమత్తమై ఎస్ఐను ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి ప్రాథమిక చికిత్స చేయించారు. సాల్మన్‌పై ఎస్ఐ ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



ఎస్ఐకు చికిత్స చేస్తున్న దృశ్యం

కిడ్నీ వ్యాధితో యువకుడు మృతి

ప్రజాశక్తి - ఎ.కొండూరు : గిరిజన తండాల్లో కిడ్నీ వ్యాధి మరణాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఎన్‌టిఆర్ జిల్లా ఎ.కొండూరు మండలం చీమలపాడు గ్రామానికి చెందిన కొంగల రవి (35) కిడ్నీ వ్యాధితో బాధపడుతూ శుక్రవారం అర్ధరాత్రి మరణించాడు. రవి గత ఎనిమిది నెలలుగా ఈ వ్యాధితో బాధపడుతూ ఎ.కొండూరు డయాలసిస్ సెంటర్లో చికిత్స చేయించుకుంటున్నాడు. సీరం క్రియాటిన్ పది పాయింట్లకు పెరిగిపోవడంతో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇప్పటివరకు వైద్య ఖర్చు నిమిత్తం రూ.8 లక్షల ఖర్చు చేసినా ప్రాణాలు దక్కలేదని వాపోయారు. రవి కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సిపిఎం నాయకులు పానెం ఆనందరావు, ఆళ్ల అమ్మిరెడ్డి డిమాండ్ చేశారు.




కొంగల రవి (పాతచిత్రం)

జనావాసాల్లోకి వచ్చిన జింక

కుక్కల దాడిలో మృతి

ప్రజాశక్తి - కంచికచర్ల



ఎన్‌టిఆర్ జిల్లా కంచికచర్ల మండలం కీసర గ్రామంలో శనివారం రాత్రి తీవ్రగాయాలతో ఉన్న ఓ జింకపల్లి జనావాసాల మధ్యలోకి వచ్చి కూలబడింది. కీసర మున్నేటి లంకల్లో నుంచి దారి తప్పి గండేపల్లి వైపు రాగా, కుక్కలు వెంటపడి దాడి చేయడంతో తీవ్రంగా గాయపడింది. ఆ గాయాలతో నడవలేని స్థితిలో కీసర పంచాయతీ కార్యాలయం వద్ద ఇళ్ల మధ్యలోకి వచ్చి కుప్పకూలింది. గ్రామస్తులు గమనించి సపర్యలు చేశారు. కానీ కొద్దిసేపటికే జింక ప్రాణాలు వదిలింది. దీంతో గ్రామస్తులు పోలీసులకు, సంబంధిత అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. ఇబ్రహీంపట్నం అటవీశాఖ సిబ్బంది జింకను స్వాధీనం చేసుకున్నారు.

30 శాతం రాయితీతో ఆప్కో వస్త్రాలు

ప్రజాశక్తి - విజయవాడ : ఆప్కో వస్త్రాల అమ్మకాలపై 30 శాతం రాయితీ సౌకర్యం కల్పిస్తున్నట్లు విజయవాడ ఏలూరు రోడ్డు రామమందిరం సమీపంలో గల ఆప్కో మెగా షోరూమ్ మేనేజర్ వై.గోపాలకష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో ప్రసిద్ధిచెందిన మంగళగిరి, బందరు, రాజమండ్రి, చీరాల కాటన్ చీరలు, ఉప్పాడ వెంకటగిరి, మాధవరం పట్టు చీరలు, డ్రెస్ మెటీరియల్, దుప్పట్లు, టవళ్లు, లుంగీలు వంటి చేనేత వస్త్రాలు వినియోగదారులకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ఈ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. www.apcohandlooms.com ఆన్‌లైన్ వెబ్‌సైట్‌తో పాటు అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, మిత్రా, పేటెమ్ వంటి అన్‌ల్కైన్ స్టోర్స్ నుండి కూడా ఆప్కో వస్త్రాలను కొనుగోలు చేయవచ్చని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని చేనేత వస్త్ర అభిమానులు వినియోగించుకొని వస్త్రాలను కొనుగోలు చేయడం ద్వారా చేనేత కార్మికులకు ఉపాధి కల్పించడంతోపాటు నేత పరిశ్రమలకు చేయూతనివ్వాలని గోపాలకష్ణ కోరారు.

పాత్రికేయులకు రైల్వే పాసులను పునరుద్ధరించండి

ఎంపి పురందేశ్వరికి సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు వినతి

ప్రజాశక్తి - విజయవాడ : కరోనా కష్టకాలంలో రద్దయిన పాత్రికేయుల రైల్వే పాసుల పునరుద్ధరణకు కషి చేయాలని రాజమండ్రి ఎంపి, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరికి సీనియర్ పాత్రికేయుడు, ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఉమ్మడి రాష్ట్ర మాజీ కార్యదర్శి నిమ్మరాజు చలపతిరావు విజ్ఞప్తి చేశారు. ఎపిగా లోక్‌సభలో ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఢిల్లీ నుంచి విజయవాడ వచ్చిన ఆమెను శుక్రవారం చలపలిరావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. సరైన ఆదాయ వనరులు లేక రాష్ట్రంలో చిన్న, మధ్య తరహా పత్రికలు కొట్టుమిట్టాడుతున్నాయని ఎంపి దష్టికి తీసుకెళ్లారు. వీటి మనుగడ కోసం ముఖ్యమైన సందర్భాల్లో కేంద్ర ప్రభుత్వ ప్రకటనలు జారీ చేసేలా చూడాలని కోరారు.



ఎపి దగ్గుబాటి పురంధేశ్వరికి శాలువా కప్పి సన్మానిస్తున్న నిమ్మరాజు చలపతిరావు

చెన్నారావు ఆగడాలకు ప్రత్యక్ష సాక్షి స్వామి దాసే : టిడిపి

ప్రజాశక్తి - గంపలగూడెం

ఎ.కొండూరు ఎంపిపి భర్త కాలసాని చెన్నారావు చేసిన అక్రమాలను వెలికి తీసి బాధితులకు న్యాయం చేసే వరకు ఊరుకోబోమనితెలుగు రైతు విజయవాడ పార్లమెంట్ అధ్యక్షుడు చెరుకూరి రాజేశ్వరరావు హెచ్చరించారు. ఆయన ఆగడాలకు ప్రత్యక్ష సాక్షి మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాసేనన్నారు. స్థానిక మీడియాతో రాజేశ్వరరావు మాట్లాడుతూ ఇటీవల చెన్నారావు అక్రమ నిర్మాణంపై వచ్చిన ఫిర్యాదు మేరకు బాధితులకు న్యాయం చేసే దిశగా తిరువూరు ఎంఎల్‌ఎ కొలికపూడి శ్రీనివాస్ ప్రయత్నించారన్నారు. కానీ స్వామిదాసు చెన్నారావు మంచి వ్యక్తని కితాబు ఇవ్వడం సరికాదన్నారు. గత ఎన్నికల్లో ఎంపి చిన్ని వాహనంపై రాళ్లు రువ్విన ఘటనకు స్వామిదాసే సాక్షి అని గుర్తుచేశారు. ఇప్పటికైనా స్వామిదాసు నిజాలు మాట్లాడి, ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవాలని హితవు పలికారు. మండల పార్టీ అధ్యక్షుడు రేగళ్ల వీరారెడ్డి అధ్యక్షతన విలేకరులతో మాట్లాడారు. జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల నివారణపై సమీక్ష

ప్రజాశక్తి - విజయవాడ

నగరపాలక సంస్థ ఇన్చార్జి కమిషనర్ అడిషనల్ కమిషనర్ జనరల్ డాక్టర్ ఏ మహేష్, అడిషనల్ కమిషనర్ ప్రాజెక్ట్స్ కె.వి.సత్యవతి సీజనల్ వ్యాధులైన అతిసార, మలేరియా, డెంగ్యూ బారిన ప్రజలు పడకుండా ఉండేందుకు జరుగుతున్న పనులపై శనివారం సంబంధిత అధికారులతో విఎంసి ప్రధాన కార్యాలయం కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వాతావరణంలో జరిగే మార్పుల వల్ల కలిగే ప్రజారోగ్య సమస్యల నివారణకు తీసుకుంటున్న చర్యలపై అధికారులతో చర్చించారు. ముఖ్యంగా ప్రజలు అతిసార, వర్షపు నీటి నిల్వల వల్ల కలిగే సమస్యలపై ఫిర్యాదులను తెలిపేందుకు కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ప్రతిరోజూ 24 గంటలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అందుకనుగుణంగా సిబ్బందిని మూడు షిఫ్ట్‌లలో అందుబాటులో ఉంచేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదు అందిన వెంటనే సత్వరం స్పందించేలా చూడాలన్నారు. అతిసారకు సంబంధించిన ఫిర్యాదులను నగర ప్రజలు 8181960909 నెంబరుకు వాట్సాప్ ద్వారా తెలియపరచవచ్చని, 08662422515, 08662427485, 08662424172, 08662422400 నంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని ఇన్చార్జి కమిషనర్ పేర్కొన్నారు.



సమావేశంలో విఎంసి ఇన్చార్జి కమిషనర్ డాక్టర్ ఏ మహేష్, అడిషనల్ కమిషనర్ ప్రాజెక్ట్స్ కె.వి.సత్యవతి తదితరులు

15వ ఆర్థిక సంఘం పనులపై సమీక్ష

అనంతరం 15వ ఆర్థిక సంఘం నిధులతో చేసిన, జరుగుతున్న పనులను అధికారులతో సమీక్ష నిర్వహించారు. వీటిని సత్వరమే పూర్తి చేయాలని అడిషనల్ కమిషనర్ ప్రాజెక్ట్స్ కె.సత్యవతి అన్నారు. ఈ సమావేశంలో చీఫ్ ఇంజనీర్ ఏం ప్రభాకర్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పి.రత్నావళి, జోనల్ కమిషనర్లు రమ్య కీర్తన, ప్రభుదాస్, శివరామకష్ణ, ఎస్సీ ప్రాజెక్ట్ రామ్మోహన్రావు, జీ సామ్రాజ్యం, శ్రీనివాసరావు, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ రామకోటేశ్వరరావు, డాక్టర్ బాబు శ్రీనివాస్, ఏఈలు పాల్గొన్నారు.

పశువులకు యాంటీ రేబిస్ టీకాలు



ముత్యాలంపాడు గ్రామీణ పశు వైద్యశాలలో పశువులకు యాంటీ రేబిస్ వ్యాక్సిన్ వేస్తున్న వైద్యులు

ప్రజాశక్తి - విజయవాడ, వన్‌టౌన్ : జూనోసిస్ డే సందర్భంగా శనివారం నగరంలోని ముత్యాలంపాడు గ్రామీణ పశు వైద్యశాలలో పశువులకు యాంటీ రేబిస్ వ్యాక్సిన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెంపుడు కుక్కల యజమానులు పెద్దఎత్తున పాల్గొని తమ పెంపుడు జంతువులకు వ్యాక్సిన్లు వేయించారు. ఎన్టీఆర్ జిల్లా జాయింట్ డైరెక్టర్ కె.విద్యాసాగర్, డిప్యూటీ డైరెక్టర్ వి.గోపీచంద్, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ డి.రాజశేఖర్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ కె.వి.రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.



వన్‌టౌన్‌లో పశువులకు యాంటీ రేబిస్ వ్యాక్సిన్ వేస్తున్న వైద్యులు; చిత్రంలో సిఎంఒహెచ్ రత్నావళి, అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ సురేష్‌బాబు

జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే వ్యాధులకు గురించి విపులంగా జంతు ప్రేమికులకు వివరించారు. ముఖ్యంగా రేబిస్ వ్యాక్సిన్ టీకాలపై అవగాహన కల్పించారు. కుక్కలను పెంచడం మంచిదే అయినా, నిర్లక్ష్యంగా ఉంటే ప్రాణాలకు ప్రమాదమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 31వ డివిజన్ కార్పొరేటర్ పెనుమత్స శిరీష, మాజీ కార్పొరేటర్ త్రిమూర్తిరాజు పాల్గొన్నారు.

492 వీధి కుక్కలకు టీకాలు

విజయవాడ నగరపాలక సంస్థ, ఎన్టీఆర్ జిల్లా, పశుసంవర్ధక శాఖ, భవానీపురం జీవకారుణ్య సంస్థ, సాయి బాబా సత్సంగ సేవ సమితి సంయుక్త ఆధ్వర్యాన శనివారం 492 వీధి కుక్కలకు, పెంపుడు కుక్కలకు ఉచితంగా యాంటీ రేబిస్ టీకాలు చేశారు. కొత్తపేట నెహ్రుబొమ్మ సెంటరు, భవానీపురం ఐరన్ యార్డులోని జీవకారుణ్య సంస్థ వద్ద ఈ కార్యక్రమాన్ని విఎంసి చీఫ్ మెడికల్ ఆఫీసర్ (హెల్త్) డాక్టర్ పి.రత్నావళి ప్రారంభించారు. సర్కిల్ -1 అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ (హెల్త్) డాక్టర్ సురేష్ బాబు, 53 వ డివిజన్ కార్పొరేటర్ అప్పాజీ మాట్లాడారు. ఈ సందర్భంగా పోస్టర్‌ను విడుదల చేశారు. ఈకార్యక్రమంలో యానిమల్ హెల్త్ వన్ ప్రోగ్రాం ఆఫీసర్ , డాక్టర్ సి.రమ్య, 53వ డివిజన్ శానిటరీ ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాస్, సాయి బాబా సత్సంగ సేవ సమితి తరపున మేకా కష్ణ శేఖర్, జీవకారుణ్య సంస్థ చైర్మన్ మురాల .వెంకటేశ్వర రావు, విఎంసి వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి.సోమ శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

రేపటి నుండి ఉచితంగా ఇసుక

(మొదటి పేజీ తరువాయి)

ఇసుక పరిమితిపై ఈ కమిటీ ఎప్పటికప్పుడు నిర్ణయం తీసుకుంటుంది. వినియోగదారుల నుంచి డిజిటల్ చెల్లింపులు మాత్రమే అనుమతిస్తారు. తప్పనిసరిగా పేమెంట్ రశీదును వినియోగదారునికి ఇవ్వాల్సి ఉంటుంది. వినియోగదారుడు ఆధార్, మొబైల్ నంబర్లు, ఇసుక డెలివరీ చిరునామా, వాహనం నంబరును ఇవ్వాలి. ఫస్ట్, సెకండ్, థర్డ్ ఆర్డర్ నదీ ప్రవాహాల నుంచి ఆయా గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రజలు సొంత అవసరాలకు, కమ్యూనిటీ పనులకు ఎడ్ల బండ్ల ద్వారా ఇసుకను తీసుకెళ్లొచ్చు. అయితే యాంత్రిక పద్ధతుల్లో కాకుండా మాన్యువల్ పద్ధతుల్లో మాత్రమే ఇసుకను వెలికితీయాల్సి ఉంటుంది. అవసరమైన దానికంటే ఎక్కువగా ఇసుకను నిల్వ ఉంచినా, రీసేల్ చేసినా, ఇతర రాష్ట్రాలకు అక్రమ రవాణా చేసినా, భవన నిర్మాణానికి కాకుండా ఫిల్లింగ్ లేదా ఇతర ప్రయోజనాలకు ఉపయోగించినా క్రిమినల్ కేసులు లేదా అధిక జరిమానాలు వంటి కఠిన చర్యలు ఉంటాయని అధికారులు చెబుతున్నారు. ఉచిత ఇసుక పంపిణీపై శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్... అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీసీలో ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల కలెక్టర్లు డాక్టర్ జి.సృజన, డికె.బాలాజీ సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం జిల్లాస్థాయిలో సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి ఉచిత ఇసుక పంపిణీపై చర్చించారు.

IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE, MACHILIPATNAM
E.P. 2/2023 IN O.S. 133/2022

Between :
Kollipara Srinivas ... D.Hr.
And
Kagita Mastan Rao S/o Nageswara Rao, Employee, R/o. D.No. 16-502-4A, Market Yard Road, Machavaram, Machilipatnam. .... J.Dr.

పై నెంబరు E.P. లో మీకు నోటీసు అమలు నిమిత్తం ది. 18-7-2024వ తేదీకి వాయిదా అయివున్నది. కావున సదరు వాయిదారోజున ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట ప్రత్యక్షంగా గానీ, న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై నెంబరున తదుపరి గ్రంథము జరిపించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి అనుమతితో)
వాయిదాతేది : 18-7-2024

మచిలీపట్నం
ది.7-7-2024

ఇట్లు
పేర్ని సురేష్‌బాబు
డి.హెచ్.ఆర్. తరపున న్యాయవాది
ఈడేపల్లి, మచిలీపట్నం.
సెల్ నెం : **93464 22969**

IN THE COURT OF THE IV ADDL. FAMILY JUDGE, VIJAYAWADA
H.M.O.P. No. 1748/2022

టు,
డోగిపర్తి రమేష్‌బాబు, C/o మద్దాలి రవిచంద్రశేఖర్, H/o ఎం.వి.రావుగారు, డోర్ నెం. 31-4-25, గద్దే పూర్ణచంద్రరావు వీధి, మారుతీనగర్, విజయవాడ.

పైన తెలియపర్చిన కోర్టువారి యెదుట గల దావా గ్రంథమును మీ హాజరు నిమిత్తం ది. 15-7-2024 వాయిదా అయివున్నది. కనుక మీరు సదరు తేదీన స్వయంగా గానీ, లేదా మీ ప్లీడరుగారి ద్వారా గానీ కోర్టువారి యెదుట హాజరవగలరు. లేనిచో సదరు గ్రంథము మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

విజయవాడ.
ది.4-7-2024

ఇట్లు
యద్దనపూడి హేమలత,
పిటీషనర్ తరపు న్యాయవాది,
సత్యనారాయణపురం, విజయవాడ.
సెల్ : **94406 36242**

మహారాజశ్రీ తిరువూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
E.P. No. 56/2023 in O.S. No.218/2019

బిట్వీన్:
మరకాల ఆనందరావు .... డిహెచ్‌ఆర్/వాది
మరియు
కొత్తపల్లి ముత్తయ్య ... జెడిఆర్/ప్రతివాది

టు,
కొత్తపల్లి ముత్తయ్య, తండ్రి ప్రసాద్, R/o మధిరరోడ్డు, తిరువూరు (పోస్టు & మండలం), ఎన్‌టిఆర్ జిల్లా, ఎ.పి.

పై ఇ.పి. నెం. 56/2023లో జెడిఆర్ అయిన మీకు నోటీసు నిమిత్తం ది. 31-7-2024వ తేదీన వాయిదా అయివున్నది. కావున మీరు ది. 31-7-2024వ తేదీన ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, లేక వకీలు ద్వారా గానీ పైన తెలిపిన కోర్టువారి యెదుట హాజరు కావలసినదిగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది : 31-7-2024

తిరువూరు
ది.5-7-2024

ఇట్లు
చింతల వెంకటరెడ్డి,
అడ్వకేట్, తిరువూరు,
సెల్ నెం : **94407 64148.**

మహారాజశ్రీ తిరువూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
E.P. No. 99/2023 in O.S. No. 272/2022

బిట్వీన్:
కొల్లా ప్రవీణ్‌కుమార్ .... డిహెచ్‌ఆర్
మరియు
చప్పిడి వెంకటయ్య ... జెడిఆర్

టు,
చప్పిడి వెంకటయ్య, తండ్రి మలయ్య, R/o పెద్దకొమిర (గ్రామం & పోస్టు), గంపలగూడెం మండలం, ఎన్‌టిఆర్ జిల్లా, ఎ.పి.

పై నెంబరు ఇ.పి. 99/2023లో జెడిఆర్ అయిన మీకు నోటీసు నిమిత్తం ది. 7-8-2024వ తేదీన వాయిదా అయివున్నది. కావున మీరు ది. 7-8-2024వ తేదీన ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, లేక వకీలు ద్వారా గానీ పైన తెలిపిన కోర్టువారి యెదుట హాజరు కావలసినదిగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది : 7-8-2024

తిరువూరు
ది.5-7-2024

ఇట్లు
చింతల వెంకటరెడ్డి,
అడ్వకేట్, తిరువూరు,
సెల్ నెం : **94407 64148.**

మహారాజశ్రీ తిరువూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
E.P. No. 88/2023 in O.S. No. 182/2017

బిట్వీన్:
శీలం వెంకటరెడ్డి .... డిహెచ్‌ఆర్/వాది
మరియు
వేమిరెడ్డి వెంకట నర్సమ్మ మరియు ఇద్దరు ... జెడిఆర్స్/ప్రతివాదులు

టు,
1) వేమిరెడ్డి వివేకారెడ్డి తండ్రి (లేటు) వెంకటరెడ్డి, హిందూ, వయస్సు 30 సం॥లు, వ్యాపారం, R/o గానుగపాడు గ్రామం, తిరువూరు మండలం, ఎన్‌టిఆర్ జిల్లా, ఎ.పి.
2) వేమిరెడ్డి నవ్య తండ్రి (లేటు) వెంకటరెడ్డి, హిందూ, వయస్సు 26 సం॥లు, విద్యార్థి, R/o గానుగపాడు గ్రామం, తిరువూరు మండలం, ఎన్‌టిఆర్ జిల్లా, ఎ.పి.

పై ఇ.పి. నెం. 88/2023లో జెడిఆర్లు అయిన మీకు నోటీసు నిమిత్తం ది. 8-8-2024వ తేదీన వాయిదా అయివున్నది. కావున మీరు ది. 8-8-2024వ తేదీన ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, లేక వకీలు ద్వారా గానీ పైన తెలిపిన కోర్టువారి యెదుట హాజరు కావలసినదిగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది : 8-8-2024

తిరువూరు
ది.5-7-2024

ఇట్లు
చింతల వెంకటరెడ్డి,
అడ్వకేట్, తిరువూరు,
సెల్ నెం : **94407 64148.**

అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణా అరికట్టాలి : కలెక్టర్



మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఈ నెల 8వ తేదీ నుంచి జిల్లాలో ఉచిత ఇసుక విధానం అమలకు చర్యలు తీసుకోవాలని, అనధికార ఇసుక తవ్వకాలు రవాణా అరికట్టాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్లో జిల్లా స్థాయి సాండ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక విధానం జిల్లాలో అమలుకు తీసుకోవలసిన చర్యలపై సమగ్రంగా చర్చించారు. ఉచిత ఇసుక విధానం విధి విధానాలపై కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక విధానాన్ని ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పారదర్శకంగా అమలు చేయాలన్నారు. గనులు భూగర్భ జల, ఎన్ఫోర్స్మెంట్, సంబంధిత శాఖలు అధికారులు సమన్వయంతో పనిచేయాలని, క్షేత్రస్థాయి అధికారులకు విధివిధానాలపై సూచనలు ఇవ్వాలన్నారు. వినియోగదారులు ఇసుక స్టాక్ పాయింట్ల నుండి పొందవలసి ఉంటుందన్నారు. అనధికార ఇసుక తవ్వకాలు అక్రమ రవాణా అరికట్టాలని, అవసరమైన చోట్ల చెక్పోస్ట్ లు ఏర్పాటు చేయాలని ఎస్ ఈ బి అధికారులకు సూచించారు. ఇసుక రీచ్ లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, అక్రమ మైనింగ్ అరికట్టుటకు నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, ఏ ఎస్ పి జి వెంకటేశ్వరరావు, కష్ణ రివర్ కన్సర్వేటర్ పివిఆర్ కష్ణారావు, గనులశాఖ ఏడి ప్రతాపరెడ్డి, డిపిఓ ఎస్ వి నాగేశ్వర నాయక్, ఎస్ ఈ బి సూపర్నెంట్ జి గంగాధర్ రావు, సహాయ ఎన్ఫోర్స్మెంట్ అధికారి జి పాండురంగారావు, రవాణా శాఖ అధికారి సిద్ధిక్, భూగర్భ జల శాఖ డిడి విజయవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

యార్లగడ్డ విజయోత్సవ ర్యాలీ

ప్రజాశక్తి-గన్నవరం : రెండు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో తిరుగులేని విజయం సాధించిన యార్లగడ్డ వెంకట్రావు విజయోత్సవ యాత్ర శనివారం సాయంత్రం అట్టహాసంగా సాగింది. మాజీ ఒక ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం సాయంత్రం విజయవాడ మండలం రామవరప్పాడు రింగ్ వద్దగల జగజ్జీవన్ రామ్ విగ్రహానికి ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భారీ సంఖ్యలో కార్లు,మోటార్ వాహనాలతో, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు యార్లగడ్డ అభిమానులు పెద్ద సంఖ్య లో తరలిరాగా రామవరప్పాడు రింగ్ వద్ద నుంచి విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు అభినందనలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక వివి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాసుటికల్ సైన్సెస్ కళాశాల అధ్యాపకు రాలు, విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ అకాడమీ సైన్సెస్, కృష్ణా విశ్వవిద్యాలయం సంయుక్తంగా ఈనెల మూడవ తేదీన శ్రీ సిద్ధార్థ ఫార్మసీ కళాశాల, నూజివీడులో నిర్వహించిన ఓరల్ ప్రజెంటేషన్లో పాల్గొని విజయం సాధించారు. ఈ సదస్సులో అధ్యాపకురాలు జి.జయ శ్యామల పాల్గొని ఓరల్ ప్రజెంటేషన్లో మొదటి బహుమతిని గెలుచు కున్నారు. బీఫార్మసీ నాలుగో సంవత్సరం విద్యార్థుల ఎం జోషిత, డి గాయత్రి ఇ-పోస్టర్ ప్రజెంటేషన్ లో మొదటి స్థానాన్ని, కే.వీ.ఎల్ శ్రావణి, సిహెచ్. జిగీష రెండవ స్థానాన్ని సంపాదిం చారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. లక్ష్మణరావు తెలిపారు.విజయం సాధించిన వారికి ప్రశంసా పత్రంతో పాటు మెమెంటోను బహుకరించారు. విజయం సాధించిన అధ్యాపకు రాలిని, విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు డాక్టర్ పి రవిషా, డాక్టర్ టి.ప్రశాంతి, డాక్టర్ బి. మోహన్ గాంధీ, డాక్టర్ టి. బాలకష్ణ బి. సత్య శ్రీ, టి. శ్రావణి, వి యల్ వినోద్ కుమార్, డాక్టర్ ఏ సాయి దాత్రి ,డాక్టర్ వి రజిని తదితరులు అభినందనలు తెలిపారు.



అధ్యాపకురాలికి ప్రశంసా పత్రం, మెమోంటో బహూకరిస్తున్న దృశ్యం

సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-గుడివాడ : అర్హత ఉన్న లబ్దిదారులకు పింఛన్ పంపిణీలో గత ప్రభుత్వం చేసిన పొరపాట్లను సరిచేస్తామని గుడివాడ ఎమ్మెల్యే వెనిండ్ల రాము పేర్కొన్నారు. శనివారం తమకు పెన్షన్ ఇవ్వడం లేదంటూ ఆయన స్వగహం వద్ద ఎమ్మెల్యే రామును కలిసి పలువురు బాధితులు తమ సమస్యలను విన్నవించు కున్నారు. ఈ సందర్భంగా గుడివాడ పదో వార్డుకు చెందిన 90 శాతం వైకల్యం ఉన్న వికలాంగురాలు ఏలూరి మాలతి తనకు పింఛన్ ఇవ్వడం లేదంటూ తన సమస్యను ఎమ్మెల్యే రాము దష్టికి తీసుకురాగా ఎమ్మెల్యే రాము సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి ఆన్లైన్ సమస్యల వల్ల వికలాంగ శాతం నమోదులో వత్యాసం ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ ఆన్లైన్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, అర్హులందరికీ పింఛన్ అందేలా కషి చేస్తానని తనను కలిసిన వారికి భరోసా ఇచ్చారు. అనంతరం గుడివాడ సత్యనారా యణపురంలోని గోడౌన్లో ఏపీ బెవరేజెస్ లిక్కర్ గోడౌన్ ఏర్పాటు చేయాలని శ్రీ వీరాంజనేయ గోడౌన్ లేబర్ సొసైటీ సభ్యులు ఎమ్మెల్యే రాముకు వినతిపత్రం అందజేశారు. గుడివాడ పరిసర ప్రాంతాలకు చెందిన పలువురు ప్రజానీకం తమ సమస్యల అర్జీలను అందజేయగా న్యాయబద్ధమైన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఎంఎల్ఎ భరోసా ఇచ్చారు.



పింఛన్ ఇప్పించాలని ఎంఎల్ఎను కోరుతున్న మహిళ

సహకార దినోత్సవ గోడపత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : సంఘ సభ్యుల అభ్యున్నతికి సహకార సంఘాలు కషి చేయాలని జిల్లా సహకార అధికారి కె.చంద్ర శేఖర్ రెడ్డి సూచించారు. సహకార సంఘాలు అందరికి మాంచి భవిష్యత్తును అందిస్తాయి అనే నినాదంనాతో ఈ ఏడాది ఆంధ్ర ప్రదేశ్ అంతట జూలై 6న అంతర్జాతీయ సహకార దినోత్సవం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ సహకార దినోత్సవం గోడ పత్రికను జిల్లా జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా జిల్లా సహకార అధికారి, కష్ణా జిల్లా సహకార బ్యాంక్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, డీజీఎం, రాష్ట్ర సహకార యూనియన్ ఎడ్యుకేషన్ ఇన్స్టక్టర్ వారు ఆవిష్కరించారు. అలాగే జిల్లా సహకార శాఖ కార్యాలయం వద్ద జండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా సహకార అధికారి మాట్లాడుతూ సంఘాలు తమ సభ్యుల అభ్యున్నతి కి తగిన ప్రణాళికలు రూపొందిచుకొని వాటి సాధనకు అంతర్జాతీయ సహకార దినోత్సవం సందర్భంగా రూపొందించుకున్న 17 సుస్థిర అభివద్ధి లక్ష్యాలను సాధించాలన్నారు. వాటిని సబ్యులు ప్రజలలోకి బలంగా తీసుకొని వెళ్ళాలని జిల్లా లో వున్న అన్ని సహకార సంఘాలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం, గుడివాడ విభాగ సహకార అధికారి ఫణికుమార్ ,, ఉపవిభాగ సహకార అధికారి మచిలీపట్నం జి.రాము , సహకార యూనియన్ ఎడ్యుకేషన్ ఇంస్ట్రక్టర్ రంగరాజు సిబ్బంది పాల్గొన్నారు.

పట్టిసీమ నీళ్లకు జలహారతి

ప్రజాశక్తి-గన్నవరం : కృష్ణాడెల్టా సాగునీటి కొరత తీర్చటానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో దూరదష్టితో 2015లోనే పట్టిసీమ ద్వారా గోదావరిజలాలను తీసుకువచ్చి పంటలను రక్షించారని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకష్ణారావు అన్నారు. ఈ నెల 3వ తారీఖున పట్టిసీమ పంపుహౌస్ దగ్గర వదిలిన గోదావరిజలాలు శనివారం బాపులపాడు మండలం, రంగన్నగూడెం గ్రామంలోని పోలవరం కుడి ప్రధాన కాలువ దగ్గరకు వచ్చిన నేపద్యంలో గ్రామప్రముఖులు, ఆళ్ళ వెంకట గోపాలకష్ణారావు ఆధ్వర్యంలో పూజకార్యక్రమాలు నిర్వహించి జలహారతి సమర్పించారు. ఈ కార్యక్రమంలో రంగన్నగూడెం గ్రామసర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎం.పి.టి.సి సభ్యులు పుసులూరు లక్ష్మినారాయణ, ఎం.పి.సి.ఎస్ అధ్యక్షులు మొవ్వ శ్రీనివాసరావు, పి.ఎ.సి.ఎస్ మాజీ అధ్యక్షులు తుమ్మల దశరధరామయ్య, ఉపసర్పంచ్ బెజవాడ వెంకట కష్ణారావు పాల్గొన్నారు.

ప్రభుత్వ రాయితీలను ఉపయోగించుకోవాలి

ప్రజాశక్తి-పమిడిముక్కల : ప్రతి పిల్లవాడు బడిలో ఉండాలని చట్టం చెబుతుందని మండల అధ్యక్షురాలు కాసాని వేద సుప్రజ అన్నారు. శనివారం పమిడిముక్కలు మండలంలోని వీరంకి ప్రాథమిక పాఠశాలలో విద్యాసేవ కార్యక్రమం జరిగింది. సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా భోజనం, దుస్తులు, పుస్తకాలు పంపిణీ చేస్తున్నారని ప్రభుత్వ రాయితీలను వినియోగించు కోవాలని అన్నారు. 60 రోజులు పాటు జరిగే ఈ కార్యక్రమంలో బడికిరాన్ని పిల్లల్ని బడిలో చేర్చాలని తెలిపారు. మండలంలోని అన్ని పాఠశాలలో ఈ కార్యక్రమంలో కొనసాగు తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి పద్మ రాణి, శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ కాసాని నాగేశ్వరమ్మ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పెద్దలు పాల్గొన్నారు



రహదారిపై లిక్కర్ వ్యాన్ బోల్తా

ప్రజాశక్తి- మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం నుండి చల్లపల్లి వెళ్ళే కొత్త బైపాస్ రోడ్లో మద్యం సీసాలతో వెళ్తున్న మినీ వ్యాన్ శనివారం బోల్తాపడింది. దీంతో వ్యాన్లో తరలిస్తున్న మద్యం సీసాలు ధ్వంసం అయ్యాయి. వ్యాన్ టైర్ పంక్చర్ కావడం వల్ల ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. గుడివాడ నుండి అవనిగడ్డ, నాగాయలంక లోని ప్రభుత్వ మద్యం షాపులకు తరలిస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది.తాలూకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వైసిపి కార్యకర్తపై కత్తితో దాడి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: శుక్రవారం రాత్రి పట్టణంలోని చాకలి బజారుకు చెందిన వైసిపి కార్యకర్త కారంగుల సాయిపై టిడిపి కార్యకర్త ఉత్తపల్లి అశోక్ కత్తితో దాడి చేశాడు. బయటికి వెళ్దామని చెప్పి చెరువు బజార్ రోడ్డులో కత్తితో దాడిచేసి పారిపోయాడు. విషయం తెలుసుకున్న అతని స్నేహితులు అక్కడికి వచ్చి సమీపంలో ఉన్న ఆస్పత్రికి తీసుకువెళ్లి చికిత్స అందించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

విద్యుత్ షాక్తో ఎలక్ట్రీషియన్ మృతి

ప్రజాశక్తి-ఘంటసాల : విద్యుత్ షాక్తో పంచాయతీ కాంట్రాక్ట్ ఎలక్ట్రిషియన్ మృతి చెందిన సంఘటన శనివారం సాయంత్రం చోటు చేసుకుంది. సేకరించిన సమాచారం మేరకు మండల పరిధిలోని దాలిపర్రు పంచా యతీలో కాంట్రాక్ట్ ఎలక్ట్రిషియన్గా పని చేస్తున్న చొప్పర వెంకటేశ్వరరావు (47) సాయంత్రం విద్యుత్ స్తంభం ఎక్కి వీధి లైట్లు వేస్తున్నాడు. ఈ క్రమంలో ఒక్కసారిగా విద్యుత్ షాక్ కు గురై పై నుంచి కింద పడి మృతి చెందారు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె కలరు. విద్యుత్ షాక్ తో వెంకటేశ్వరరావు మృతి చెందటంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మతదేహాన్ని అవనిగడ్డ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.




మృతిచెందిన వెంకటేశ్వరరావు

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-చల్లపల్లి : ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూని యన్ నూతన కార్యవర్గ సభ్యులను శనివారం చల్లపల్లి రాణి భవానీ దేవి కళ్యాణ మండపంలో జరిగిన డివిజన్ సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షు లుగాఎల్. అర్జున్ రావు, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా జి . రామ చంద్రశేఖర్ డివిజన్ సెక్రెటరీగా ఎస్ డి ఆర్ మోహన్ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఏం సతీష్ కుమార్, ఏ నవీన్ చంద్ లు, డివిజన్ ట్రెజరర్ ఆర్ సత్యనారాయణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏపీసిపిడిసిఎల్ డిస్కం వైస్ ప్రెసిడెంట్ ఆర్. సంజీవరావు, సెక్రటరీ ఎన్. శర్మ డిస్కొంట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్. రాఘ వేంద్రరావు, రీజనల్ సెక్రటరీ జి .కమలాకర్ రావు గౌరవ అతిథిగా ఉయ్యూరు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కష్ణ నాయర్ తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతుల సంతకాల సేకరణ



ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం జగ్గయ్యపేట మండల కమిటీ ఆధ్వర్యంలో షేర్ మహమ్మద్ పేట గ్రామంలో శనివారం కౌలు రైతులతో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి దంతాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కౌలు రైతులకు భూ యజమాని అంగీకారంతో సంబంధం లేకుండా నేరుగా భూమి సాగు చేస్తున్న కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం 2011 భూ ఆధీకృత కౌలు రైతు చట్టంలో మార్పు చేసి భూమి యజమాని అనుమతి తప్పనిసరి చేయడంతో అనేకమంది కౌలు రైతులు కౌలు కార్డులు రాక ఇబ్బందులతోనే వ్యవసాయం సాగు చేశారన్నారు. భూమి యజమానితో సంబంధం లేకుండా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని, బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేసి కౌలు రైతులను ఆదుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు వినతిపత్రం అందజేసేందుకు రైతులతో 100 సంతకాలు చేయించారు. ఈ కార్యక్రమంలో కె.తిరుపతిరావు, ఎస్.నరసింహారావు, గడ్డం లింగయ్య, పి.శ్యామ్, కె.నాగరాజు, ఎస్‌కె.కరీం, వెంకటనారాయణ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులను తొలగించొద్దు



ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మధ్యాహ్న భోజన కార్మికులపై వేధింపులకు గురి చేస్తూ, వాళ్ళు చేస్తున్న ఏజెన్సీల్లో వంట చేయొద్దని గ్రామాల్లో స్థానిక నాయకులు ఒత్తిడి తీసుకురావటం తగదని సిఐటియు నాయకులు అన్నారు. ఈ మేరకు మండల కార్యదర్శి షేక్ గౌస్ మియా, సిఐటియు నాయకులు ఎస్.రామనాథం, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.నాగమణి, జగ్గయ్యపేట మండల కార్యదర్శి డి.రాజేశ్వరి మాట్లాడారు. శనివారం మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో వారు మాట్లాడుతూ 23 సంవత్సరాలుగా మధ్యాహ్న భోజనం కార్మికులుగా చిన్నపిల్లలకు సేవలందిస్తున్న కార్మికుల్ని తీసేయకూడదని, వారికి ఎన్ని ఇబ్బందులు వచ్చినా రూ.3 వేల కోసం అనేక రకాల సమస్యలు ఎదుర్కొంటూ మధ్యాహ్న భోజన కార్మికులు ఏజెన్సీ నడుపుతున్నారని అన్నారు. అటువంటి వారిని తొలగించకూడదని, మధ్యాహ్న భోజన కార్మికులను వేధింపులకు గురిచేసిన, వారిని తొలగించాలని ప్రయత్నించినా తాము ఉద్యమిస్తామని హెచ్చరించారు.

దుర్గమ్మకు మహాలక్ష్మి అమ్మవారి ఆషాడం సారె



ఆషాడం సారె తీసుకెళ్తున్న నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, లింగిపిల్లి అప్పారావు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఇంద్రకీలాద్రివై ఉన్న శ్రీకనకదుర్గమ్మవారికి చిట్టినగర్‌లోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం నుంచి ఆషాడం సారెను తీసుకువెళ్లి దుర్గమ్మకు సమర్పించారు. శనివారం ఉదయం దుర్గమ్మకు ఆషాడం సారె సమర్పణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీనగరాల సీతారామస్వామి శ్రీమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, కార్యదర్శి మరుపిళ్ళ హనుమంతరావు, కోశాధికారి పిళ్ళా శ్రీనివాసరావు (పిసి), సహాయ కార్యదర్శి పొట్నూరి రాజా, ఆర్గనైజింగ్ సెక్రటరీ కొరగంజి భాస్కరరావు,కార్యవర్గ సభ్యులు గూడేల రామకష్ణ (ఆర్కే),పణుకు రమ, తమ్మిన సూర్యకుమారి,బెవర సాయిసుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ ఉపకరణాలపై శామ్‌సంగ్ ఆఫర్లు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్, తన బెస్పోక్ ఏఐ ఆధారిత డిజిటల్ ఉపకరణాలపై ప్రత్యేక ఆఫర్లు అందిస్తున్నట్లు సంస్థ ఇంఛార్జి ఎ.ప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు. శామ్‌సంగ్ కొత్త శ్రేణి బెస్పోక్ ఉపకరణాలు, టాస్క్‌లను క్రమబద్ధీకరించడానికి ఏఐని సజావుగా ఏకీకృతం చేయడం ద్వారా స్మార్ట్ లివింగ్‌ను ప్రారంభిస్తాయన్నారు. ఈ నెల 5 నుండి, వినియోగదారులు తదుపరి పది రోజుల పాటు ఏఐ ఆధారిత జీవన ప్రయోజనాలకు ప్రత్యేక డీల్‌ల ప్రయోజనాన్ని పొందొచ్చన్నారు.

శ్రావణి హంతకులను శిక్షించాలని కొవ్వొత్తుల ర్యాలీ



కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్న విద్యార్థులు

ప్రజాశక్తి- వన్‌టౌన్ : అత్తింటి వారింట్లో హత్యకు గురైన నాగులవంచ శ్రావణి ఆత్మకు శాంతి చేకూరాలని, ఆమెను హత్య చేసిన అత్తింటివారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ విద్యార్థులు చిట్టినగర్ సెంటర్ నుంచి నెహ్రూబొమ్మ సెంటర్ వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం రాత్రి జరిగిన ఈ ర్యాలీలో దాదాపు 150 మంది విద్యార్థులు పాల్గొని శ్రావణిని హత్య చేసిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. ఈ క్యాండిల్ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ టీవీనటి నాగమణి మాట్లాడుతూ అత్తింటివారి ఆరళ్లకు బలైపోయిన శ్రావణికి తగిన న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. శ్రావణి భర్తను, అత్తమామలను, ఆమెను వేధించిన మిగతా కుటుంబ సభ్యులను కఠినంగా శిక్షించాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జనసేన పార్టీ యువ నాయకులు గుండపు అక్షయ్ కుమార్ మాట్లాడుతూ శ్రావణి పెళ్లి సందర్భంగా 20 లక్షల రూపాయల కట్నం, 30 లక్షలు విలువైన బంగారం తదితరాలను ఇచ్చినా ఇంకా ఆశ చాలక శ్రావణినిహత్య చేసిన అత్తింటి వారిని కఠినాతి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. బిజెపి నాయకులు బిఎస్‌కె పట్నాయక్ మాట్లాడుతూ మరే ఇతర ఆడపిల్లకు ఇటువంటి అన్యాయం జరగకుండా శ్రావణిని హతమార్చిన వారందరినీ కఠినంగా శిక్షించి ఆడపిల్లల తల్లిదండ్రుల్లో ధైర్యం నింపాలని ఆయన అన్నారు.

10న కార్మిక హక్కుల సాధనకు ధర్నా



కరపత్రాలు విడుదల చేస్తున్న కమల, తదితరులు

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : కార్మిక హక్కులు సాధించేందుకు ఈనెల 10న చేయబోయే ధర్నాను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి ఎ.కమల పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి, యజమానులకు తొత్తుగా ఉంటూ, కార్మికులకు అత్యంత ప్రమాదకరమైన, లేబర్ కోడ్‌లను అమలు చేయాలని చూడటం దుర్మార్గమని ఆమె అన్నారు. ఎన్నికల అనంతరం ఈ లేబర్ కోడ్‌లు అమలు చేసే ఉత్తర్వులు జారీ చేయడానికి బిజెపి ప్రభుత్వం సిద్ధపడుతుందని తెలిపారు. లేబర్ కోడ్‌లు అమలైతే నేడు ఉన్న చట్టాల సారమంతా పోతుందని, కార్మికులు ప్రాణ త్యాగాలు చేసి పోరాడి సాధించుకున్న చట్టాలు మొత్తం, రద్దవుతాయని ఆమె అన్నారు. ఈ నేపథ్యంలో కార్మికుల దీనికి వ్యతిరేకంగా, కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్‌లు అమలు చేయొద్దని హెచ్చరించేందుకు చేస్తున్న ధర్నా, ప్రదర్శన, ర్యాలీల కార్యక్రమాల్లో కార్మికులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి దారా నాగేశ్వరరావు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు పిపి.గోపాలరావు, మధ్యాహ్న భోజన కార్మికుల నాయకులు కె.రాణి, బి.వరలక్ష్మి, సిహెచ్.బాలాజీ, వి. జానకి తదితరులు పాల్గొన్నారు. **గంపలగూడెం :** ఈ నెల 10వ తేదీ డిమాండ్స్ దీని పురస్కరించుకొని పట్టణ మండల పారిశ్రామిక కేంద్రాల్లో జరిగే ధర్నా, ప్రదర్శనలను జయప్రదం చేయాలని ఎన్టీఆర్ జిల్లా సిఐటియు నాయకులు సోమేశ్వరరావు, బి.వెంకటేశ్వరరావు కోరారు. ఈ మేరకు స్థానిక సిఐటియు కార్యాలయం నందు సంబంధిత కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి జె.వెంకటేశ్వరరావు, ఎన్‌సిహెచ్.శ్రీనివాసరావు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రిజర్వాయర్ మరమ్మతులు చేపట్టాలి

సిపిఎం 50వ డివిజన్ కార్పొరేటర్ సత్యబాబు



ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గం 50వ డివిజన్‌లోని గొల్లపాలెం గట్టు రిజర్వాయర్‌కు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేయాలని సిపిఎం ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ బోయి సత్యబాబు సంబంధిత విఎంసి అధికారులకు విజ్ఞప్తి చేశారు. గొల్లపాలెం గట్టు కొండ ప్రాంత ప్రజలకు మంచినీటి సరఫరా అందించే వాటర్ ట్యాంక్ పరిసరాలను అభివృద్ధి చేయాలని మున్సిపల్ కమిషనర్‌కి చేసిన ఫిర్యాదు మేరకు డిఇ రజాక్, ఎఇ రాజేష్‌తో కలిసి శనివారం కార్పొరేటర్ బోయి సత్యబాబు గొల్లపాలెం గట్టు రిజర్వాయర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బి.సత్యబాబు మాట్లాడుతూ ఈ వాటర్ ట్యాంక్ నిర్మించి 35 సంవత్సరాలు దాటిందని, నేడు వాటర్ ట్యాంక్ లోపల భాగంలో శ్లాబ్ బలహీనపడి పెచ్చులు ఊడిపోతుందని తెలిపారు. లోపల భాగంలో వాటర్ ట్యాంక్ క్లీనింగ్ సమయంలో లెవెల్ తక్కువ ఉండటం వలన అంతరాయం కలుగుతున్నందున గ్రౌండ్ వెల్ ఫ్లోరింగ్ చేయవలసిందిగా కోరారు. ఎదురు భాగం సపోర్టింగ్ వాల్ ప్లాస్టింగ్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. వెనుక భాగం ఖాళీ స్థలంలో గ్రీనరీ ఏర్పాటు చేయాలని, పంపింగ్ మోటర్ సిమెంట్ రేకుల ప్లేస్‌లో స్లాబ్ వేయాలని కోరారు. పైకి, లోపలికి ఎక్కేందుకు ఉన్న నిచ్చెనలు కొత్తవి భద్రత పరంగా ఏర్పాటు చేయాలన్నారు. రిజర్వాయర్ లెవెల్ మీటర్ పెట్టించాలని, డ్యూటీ ఆపరేటర్‌కి వెయిటింగ్ రూమ్, బాత్రూం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

అంతరిక్షయానంపై అవగాహన పెరగాలి

ఇస్రో సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ మూర్తి రెమిల్లా

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజ్ఞాన శాస్త్రాలను అభ్యసించే ప్రతి ఒక్క విద్యార్థి అంతరిక్ష పరిశోధనలపై మరింత అవగాహనను పెంచుకోవాలని ఇస్రో సీనియర్ శాస్త్రవేత్త, టెలిమెడిసిన్ సోసైటీ ఆఫ్ ఇండియా (బెంగుళూరు) ప్రాజెక్ట్ మేనేజమెంట్ హెడ్ డాక్టర్ మూర్తి రెమిల్లా అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల పిజిక్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో భారత అంతరిక్ష వ్యవస్థలో ఆర్యభట్ట నుంచి గగనయాన్ వరకు' అంశంపై సదస్సును ఆ కళాశాల ఆవరణలో శనివారం నిర్వహించారు. కెబిఎన్ కళాశాల, పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ అధ్యాపకులు, నగరంలోని వివిధ విద్యాసంస్థలకు చెందిన సైన్స్



మాట్లాడుతున్న మూర్తి రెమిల్లా

ఉపాధ్యాయులతో ఆయన ముఖాముఖి సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో ఆయా అంశంలపై ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ భారత అంతరిక్ష యానం 1975లో ఆర్యభట్టతో ప్రారంభమై గగన్‌యాన్‌తో అభివృద్ధి పథంలో ముందుకు దూసకుపోతుందన్నారు. ప్రజల అవసరాలే లక్ష్యంగా అనేక పరిశోధనలను నిర్వహించిన ఇస్రో పలు ఉపగ్రహాల ద్వారా మానవ వికాసానికి తోడ్పడుతుందన్నారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ. నారాయణరావు అధ్యక్షత వహించారు. కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు, పొట్టిశ్రీరాములు ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.పతంజలిశాస్త్రి కేబీఎన్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. వెంకటేశ్వరరావు, పీఎల్ రమేష్, కే. రామకష్ణ తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో విభాగాధిపతి ఆర్. ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న స్పెషల్ చీఫ్ సెక్రటరీ సత్యనారాయణ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి శ్రీ కనకదుర్గ అమ్మవారి దర్శనార్థం రాష్ట్ర దేవాదాయ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, కమిషనర్ ఎస్.సత్యనారాయణ శనివారం ఆలయానికి విచ్చేశారు. వీరికి ఆలయ ఇఒ కె.ఎస్. రామారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, శ్రీ అమ్మవారి దర్శనం కల్పించారు. శ్రీ అమ్మవారి దర్శనానంతరం వీరికి వేదపండితులు, అర్చకులు వేదాశీర్వచనం చేయగా, ఇఒ శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు. అనంతరం ఆషాడ మాసం మొదటి సారె కార్యక్రమం గురించి ఇఒ, స్పెషల్ చీఫ్ సెక్రటరీ వారికి వివరించారు. ఈ సందర్భంగా స్పెషల్ చీఫ్ సెక్రటరీ, ఇఒ సారె తెచ్చిన యాత్రికులచే స్వీకరించే చీరల కౌంటరును పరిశీలించి, యాత్రికులకు క్యూ ఆర్ కోడ్‌తో కలిగిన చీర స్వీకరణ రసీదును అందజేశారు.

దుర్గమ్మను దర్శించుకున్న రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి వినయ్ చంద్

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి శ్రీ కనకదుర్గ అమ్మవారి దర్శనార్థం రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి వినయ్ చంద్ శనివారం ఆలయానికి కుటుంబసభ్యులతో కలిసి విచ్చేశారు. వీరికి ఆలయ ఇఒ కె.ఎస్.రామారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ అమ్మవారి దర్శనం కల్పించారు. శ్రీ అమ్మవారి దర్శనానంతరం వీరికి వేదపండితులు, అర్చకులు వేదాశీర్వచనం చేయగా, ఈవో శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ రెవెన్యూ డివిజన్ పరిధిలో గల నందిగామ టౌన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం సమయమందున నందిగామ రెవిన్యూ డివిజనల్ అధికారి రవీంద్ర రావు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీ నందు పిల్లలకు వడ్డించే ఆహారము మరియు ఆహారం వండే పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పిల్లల భోజనానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్‌ఎంకు సూచించారు. అనంతరం అక్కడ ఉన్న విద్యార్థులతో నందిగామ రెవెన్యూ డివిజన్ అధికారి వారి వ్యక్తిగత శుభ్రత గురించి పాటించావల్సిన విధానాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి సమస్యను పరిష్కరించాలి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గం 52వ డివిజన్‌లో మంచినీటి సమస్యను పరిష్కరించాలని స్థానిక కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి) తెలిపారు. డివిజన్ పరిధిలోని నీటి పంపింగ్ బూస్టర్‌కి నీటి సరఫరా గత 15 రోజులుగా సాయంత్రం 4.30 గంటలకు పంపింగ్ ఆగిపోవడం, నీటి సరఫరా జరక్క స్థానిక ప్రజల ఇబ్బందుల మేరకు శనివారం మంచినీటి విభాగం అధికారులను కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు కలిసి వివరించారు. డివిజన్ ప్రజలకి నీటి సరఫరా జరగక, ప్రజలు ఇబ్బంది పడుతున్నందువల్ల కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి) మంచినీటి విభాగం వాటర్ వర్క్స్ ఇఇ ప్రసాద్, ఎఇ బసిరెడ్డి అహ్మద్‌ను కలిసి సమస్యను వారి దృష్టికి తీసుకు వెళ్ళగా వారు రెండు రోజులలో ఈ సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

రహదారి ప్రమాదాలపై అవగాహన

ప్రజాశక్తి-కలక్టరేట్ (కష్ణా) : వేగం కన్నా ప్రాణం మిన్న- హెల్మెట్ ధరించడం మరువ వద్దు అంటూ పోలీసులు వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నారు. జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి ఆదేశాల మేరకు, మచిలీపట్నం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వై.వి. రమణ పర్యవేక్షణ లొ శనివారం రహదారి ప్రమాదాల నివారణ లక్ష్యంగా ట్రాఫిక్ పోలీస్ వారు, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం వల్ల ఉపయోగాలు, హెల్మెట్ ధరించండి సురక్షితంగా మీ గమ్యాన్ని సురక్షితంగా చేరండి, అధిక వేగం ప్రాణాన్ని హరిస్తుంది పరిమిత వేగం మీ కుటుంబ సభ్యులకు చేరువ చేస్తుంది... అనే నినాదంతో నగరంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అలాగే ఆటోలో పరిమితికి మించి ప్రయాణి కులను తీసుకువెళ్లరాదని తద్వారా ఏదైనా ప్రమాదం జరిగితే ఊహించని నష్ట పరిహారం చెల్లించుకోవలసి వస్తుందని, ద్విచక్ర వాహనదారులకు ఆటో చోదకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పలువురు పోలీసులు, వాహన దారులు పాల్గొన్నారు.

రామోజీరావుకు నివాళి

ప్రజాశక్తి-పెదపారుపూడి : మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక పెదపారుపూడి సచివాలయం, జడ్పీ హైస్కూల్లో ఈనాడు సంస్థల అధినేత, ప్రముఖ వ్యాపారవేత్త చెరుకూరి రామోజీరావు చిత్రపటానికి నాయకులు పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఎన్ సూర్యనారాయణ మాట్లాడుతూ తెలుగు జర్నలిజాన్ని ఓ మలుపు తిప్పిన ఘనత రామోజీరావుకి దక్కుతుందన్నారు. టిడిపి గ్రామ పార్టీ కార్యదర్శి మేడేపల్లి రవికుమార్, ప్రధానోపాధ్యాయురాలు భవాని, చెరుకూరి మల్లికార్జున రావు పాల్గొన్నారు

నవరాత్రి మహోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి మండల పరిధిలోని కే కొత్తపాలెం గ్రామంలో కష్ణానది తీరంలో కష్ణా కరకట్ట ప్రక్కన వేంచేసియున్న శ్రీ దుర్గా కోటేశ్వరస్వామి ఆలయంలో వారాహి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. వారాహి నవరాత్రి ఉత్సవాలలో మొదటి రోజైన శనివారం ఉదయం ఆలయ అర్చకులు జయంతి విద్యాసాగర్ శర్మ బ్రహ్మత్వంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం ఏడు గంటల నుంచి పంచామత అభిషేకాలు నిర్వహించిన అనంతరం అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ కమిటీ సభ్యుల పర్యవేక్షణలో నిర్వహించిన పూజలలో పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని, కుంకుమార్చన పూజలు చేశారు.

ముస్తాబాద రోడ్డుపై ప్రయాణం నరకం



ముస్తాబాద్ రైల్వే ట్రాక్ వెళ్లే రోడ్డుపై గోతులు



ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం ముస్తాబాద్ ప్రధాన రహదారి సొగసు చూడతరమా అన్న విధంగా తయారైంది. క్వారీ లారీల దెబ్బకు రోడ్డు అంత లేచిపోయి గోతులు పడ్డాయి. ద్విచక్ర వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రోడ్డులో బాగు చేయించాలని మూడేళ్లగా అడుగుతున్నా ప్రజాప్రతి నిధులు అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు చెబుతున్నారు. ఎనిమిది వేల జనాభా గల ఈ పంచాయతీలో ప్రధాన రోడ్డు పరిస్థితి దయనీయంగా మారింది. గోతులు పడడంతో వర్షానికి నీరు నిలిచి పాదచారులు నరకం అనుభవిస్తున్నారు. రాత్రి వేళల్లో ద్విచక్ర వాహన చోదకులు గోతుల్లో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. మరోవైపు భారీ లోడుతో వెళుతున్న క్వారీ లారీల దెబ్బకు రోడ్డంతా ధ్వంసం అవుతుంది. ఈ రోడ్డుపై ప్రయాణం చేయడానికి రైతులు బాధ మాధవర్ణాతీతంగా ఉంది. పంచాయతీ కార్యాలయానికి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి జనాలు అధికంగా వెళుతూ ఉంటారు. పాడైపోయిన రోడ్డుపై వెళ్లడం కష్టంగా మారిందని రోగులు, గర్భిణీలు చెప్తున్నారు. వర్షం పడితే రోడ్డు మరింత దెబ్బతింటుంది. క్వారీ లారీలను నియంత్రించడానికి ఎవరు ముందుకు రావడం లేదు. ఇప్పటికైనా ఈ రహదారి అభివద్ధికి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

దేశ ప్రగతిలో విద్యార్థులు భాగస్వాములు కావాలి



సర్టిఫికెట్లు అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-ఉంగుటూరు : విద్యార్థిని, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని దేశ ప్రగతిలో కీలక భాగస్వాములు కావాలని జేఎన్టీయూ డైరెక్టర్ ఆఫ్ ఎవల్యూషన్ డాక్టర్ బి. బాలకృష్ణ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని తేలప్రోలు ఉషారామ ఇంజనీరింగ్ కళాశాలలో రెండవ గ్రాడ్యుయేషన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బాలకృష్ణ విద్యార్థిని, విద్యార్థులకు డిగ్రీ పట్టాలను ప్రధానం చేశారు. అనంతరం బాలకృష్ణ మాట్లాడుతూ ఇంజనీరింగ్ కళాశాలలో ఏ విభాగంలో విద్యను అభ్యసించినా ఆ విభాగం ప్రత్యేకతపై దుష్టి సారించి మీకు మీరుగా కొత్త విషయాలను కనుగొనే ప్రయత్నం చేస్తే అదే మిమ్మల్ని ముందు వరుసలో నిలుపుతుందన్నారు. క్రమశిక్షణతో, విలువలతో కూడిన విద్యను అభ్యసిస్తే ప్రముఖ కంపెలలో ఉద్యోగాలు రావడమే కాకుండా ఆర్థికంగా అభివద్ధి చెందుతాయన్నారు. ఉషారామ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అనీల్ సుంకర మాట్లాడుతూ తమ కళాశాలలో అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్యను బోదిస్తున్నామని అన్నారు. తమ కళాశాలలో నేడు “ఎ” గ్రేడ్ అటానమస్ హెూదా ఉందని దాని ద్వారా తమ కళాశాలలో చదువుకున్న వారు అత్యున్నత స్థాయిలో గౌరవం లభించింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జి వి కె ఎస్ వి ప్రసాద్, చైర్మన్ సుంకర రామబ్రహ్మం, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బీర సాగుతో ఆదాయం



- ఎకరానికి 30 నుంచి 50 క్వింటాళ్ల దిగుబడి



కేసరపల్లిలో బీర తోట

ప్రజాశక్తి-గన్నవరం : బీరకాయ సాగు ఈసారి రైతులకు సిలు కురిపిస్తుంది. బీరకాయ రేటు మార్కెట్ లో అధికంగా రైతులకు మంచి ధర లభిస్తుంది. గత మూడు ఏళ్లలో తీవ్రంగా నష్టపోయిన బీర రైతులు ఈ సారి ఆనందిస్తున్నారు. గన్నవరం మండలం కేసరపల్లి, సావరగూడెం, ముస్తాబాద్, పురుషోత్తపట్నం, గొల్లనపల్లి ఏరియాలో బీర సాగు చేశారు. ఎకరానికి 25 వేల రూపాయలు పెట్టుబడి పెట్టినట్లు రైతు రాంబాబు తెలిపారు. వాతావరణం అనుకూలిస్తే ఎకరానికి 30 క్వింటాల నుంచి 50 వరకు దిగుబడి వస్తుందని చెప్పారు. ప్రస్తుతం మార్కెట్లో కూరగాయల రేటు కిలో 60 నుంచి 70 పలుకుతోంది. దీంతో రైతుల వద్ద 35 రూపాయలకు కొనుగోలు చేస్తున్నారు. ఎకరంలో ఖర్చులు పోను 50,000 మిగులుతాయని రైతు చెప్పారు. అయితే కొంతమంది రైతులు బేరను నేరుగా డీమార్ట్ లకు, డి మార్ట్ లోని కూరగాయ స్టోరేజ్ సెంటర్‌కు ఇస్తున్నారు. దీనివలన రేటు ఇంకా ఐదు రూపాయల నుంచి పది రూపాయల వరకు రైతుకు అదనంగా వస్తుందని రైతు వెంకటేశ్వరరావు చెప్పారు. ప్రస్తుతం చెదురు మధుర వర్షాలు పడుతున్న సమయంలో బీరకాయ సాగుకు అనుకూలంగా ఉంది. మంచి దిగుబడి రావడంతో రైతులు సంతోషిస్తున్నారు. గత రెండేళ్లలో ఎకరానికి 30 నుంచి 40 వేల రూపాయల వరకు నష్టపోయిన రైతులు, ఈసారి ఆర్థికంగా లాభపడుతున్నారు. గన్నవరం, హనుమాన్ జంక్షన్, విజయవాడ మార్కెట్లకు బీరకాయ తరలిస్తున్నారు. మరో 15 రోజులు ఈ విధంగానే ఉంటుందని ఆశిస్తున్నారు. వెంకటేశ్వరరావు అనే రైతు ఆరు ఎకరాల్లో బీర సాగు చేయగా 1.50 లక్షల పెట్టుబడి అవ్వగా ఇప్పటికీ రెండు లక్షల పైగా ఆదాయం ఇచ్చినట్లు చెప్పారు. మరో మూడు కోతలు బేర వస్తుందని, దానివల్ల మరో 50 వేలు మిగులుతుందని పేర్కొన్నారు. ఏదేమైనా ఈసారి ధర మంచి ఆదాయం తెచ్చి పెట్టిందని రైతులు సంతోషంగా చెబుతున్నారు. అప్పుడు తీర్చుకుని కొంతవరకు వరి సాగుపై ఖర్చుపెట్టుకుంటామని పేర్కొన్నారు. ప్రస్తుతం బీర తర్వాత వరి వేస్తామని, ఆ తర్వాత మినుము సాగు చేస్తామని, ఈ విధంగా మూడు పంటలు వేయడం ద్వారా తమకు ఇబ్బంది లేకుండా ఉంటుందని రైతు సాంబశివరావు వివరించారు. అదేవిధంగా టమాటా, దోస, బెండ దొండ తోటలను సాగు చేశారు. అవి ఏ విధంగా లాభాలు వస్తాయో చూడాలి.ప్రస్తుతం మార్కెట్లో ఆ కూరగాయల ధరలు కూడా ఎక్కువగానే ఉన్నాయి.



బుద్ధ ప్రసాదుకు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

సమస్యలను పరిష్కరించాలని సిపిఎం నాయకుల వినతి

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో మండలి బుద్ధ ప్రసాద్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. శనివారం సిపిఎం చల్లపల్లి మండల పార్టీ కార్యదర్శి యద్దనపూడి మధు నేతత్వంలో సిపిఎం బందం నాలుగోసారి ఎమ్మెల్యేగా బుద్ధ ప్రసాద్ గెలిచిన సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మచిలీపట్నం రేపల్లె రైల్వే లైను నిర్మాణాన్ని కషి చేయాలని, శ్రీకాకుళం వద్ద కష్ణా నదిపై రెగ్యులేటర్ నిర్మించాలని, లంక భూమి లీజు పట్టాలకు బ్యాంకు రుణాలు ఇప్పించాలని, రోడ్లు అభివద్ధి చేయాలని పేదల కాలనీలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి తన వంతు కషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మోపిదేవి మండల పార్టీ కార్యదర్శి బండి ఆదిశేషు, కోడూరు మండల పార్టీ కార్యదర్శి కోలాబత్తిన మోహన్‌రావు, చల్లపల్లి మండల కమిటీ సభ్యులు నంద్యాల ప్రభు వెనిగళ్ళ వసంతరావు, మహమ్మద్ కరిముల్లా, కోడూరు మండల కమిటీ సభ్యులు కొప్పనాచి తాతయ్య, మోపిదేవి మండల కమిటీ సభ్యులు బెజవాడ నాగేశ్వరరావు, మరీద్ సురేష్, సిహెచ్ రాజశేఖర్ కలపాల దానయ్య, మేడపల్లి వెంకటేశ్వరరావు, బల్ల వెంకటేశ్వరరావు, లంకపల్లి సత్యనారాయణ, తలారి నాగేశ్వరరావు, గోళ్ళ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



విమానాశ్రయంలో జగన్

విమానాశ్రయంలో జగన్‌కు వీడ్కోలు

ప్రజాశక్తి-గన్నవరం : మాజీ సీఎం వైఎస్ జగన్ తాడేపల్లి నివాసం నుండి రోడ్డు మార్గాన కారులో గన్నవరం విమానాశ్రయంకు సతీసమేతంగా చేరుకున్నారు. గన్నవరం విమానాశ్రయం నుండి ప్రత్యేక విమానంలో కడపకు బయలుదేరి వెళ్లారు. పులివెందులలో మూడు రోజుల పర్యటన చేయనున్నారు. ఈనెల 8వ తారీఖున వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలలో పాల్గొంటారు. వైసీపీ నాయకులు జగన్ కు వీడ్కోలు పలికారు.

అధికారులు అలసత్వంవహిస్తే చర్యలు : ఎంఎల్ఎ

ప్రజాశక్తి- పెడన : గత ప్రభుత్వ మాదిరిగా అలసత్వం నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే కష్ణ ప్రసాద్ హెచ్చరించారు. శనివారం స్థానిక మార్కెట్ కార్యాలయంలో మున్సిపల్ పరిధిలోని పలు శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కష్ణ ప్రసాద్ మాట్లాడుతూ మున్సిపాలిటీలోని ప్రజలకు మూడు రోజులకు ఒకసారి తాగునీరు సరఫరా విషయంపై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరో రెండు మూడు రోజుల్లో ప్రతిరోజు తాగునీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ లు బొడ్డు వేణుగోపాలరావు, అబ్దుల్ హన్ను మాజీ కౌన్సిలర్లు అధికారులు పాల్గొన్నారు.

మొక్కలే మానవాళికి జీవనాధారం

ప్రజాశక్తి - మైలవరం : మొక్కలే మానవాళికి జీవనాధారం అని కాబట్టి ప్రతి ఒక్కరు మొక్కలు నాటాల్సిన అవసరం ఎంతైనా ఉందని మైలవరం నారాయణ పాఠశాల ఏజీఎం హరీష్ బసవరాజు, ఆర్ఐ మేక గురు ప్రసాద్ అన్నారు. స్థానిక నారాయణ పాఠశాలలో శనివారం వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లి పేరు మీద ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి పెంచాలని అవి భావితరాలకు ప్రయోజనకారిగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రత్నకుమారి, ఎఒ దివ్య, ఈ కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ ఆదిలక్ష్మి, మనీషా ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

దేవస్థానంలో బహిరంగ వేలం పాట

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలంలోని వేదాద్రి గ్రామంలో గల శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థాన కేశఖండనశాలలో యాత్రికులు శ్రీ స్వామి వారికి సమర్పించిన తలనీలాలు పోగుచేసుకొను లైసెన్సుకు 2024-25 సంవత్సరానికి గానూ 4వ సారి శనివారం దేవస్థాన కార్యాలయంలో దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వి.ఎల్.ఇందిరాదత్తు ప్రతినిధి పి.రామ్ ప్రసాద్, దేవదాయ శాఖ నందిగామ డివిజన్ తనిఖీదారు పి.ఫణికుమార్ పర్యవేక్షణలో సీల్డ్ టెండరు-కం-బహిరంగ వేలం పాట, ఇ-టెండరు నిర్వహించారు. ఈ వేలంపాటలో వేదాద్రి గ్రామానికి చెందిన ఉప్పె మరియదాసు రూ.11,70,000లకు హెచ్చుపాట పాడుకొని దక్కించుకున్నారు. సదరు లైసెన్సు హక్కునకు సీల్డ్ టెండరు, ఇ-టెండరులో ఎవరు పాల్గొనలేదని దేవస్థాన కార్యనిర్వహణాధికారిణి శిరపరపు హేమలతదేవి తెలిపారు.

తిరుపతమ్మ హుండీ ఆదాయం రూ.1.64 కోట్లు

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలులోని తిరుపతమ్మ అమ్మవారి ఆలయంలో శనివారం హుండీలు లెక్కించగా యాత్రికులు 97 రోజుల్లో సమర్పించిన హుండీల ఆదాయం రూ.1 కోటి 64 లక్షల 77 వేల 583 లు రాగా మిశ్రమ బంగారం 83 గ్రాములు, వెండి ఒక కేజీ 850 గ్రాములు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి రమేష్ నాయుడు, చైర్మన్, పాలక మండలి సభ్యులు.యూనియన్ బ్యాంక్ వారు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరు

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : అంతర్జాతీయ సహకార దినోత్సవం ఆల్ ఇండియా డిమాండ్స్ డే సందర్భంగా ఆంధ్రప్రదేశ్ సహకార ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం సహకార సంఘ కార్యాలయం వద్ద సహకార ఉద్యోగులు వారి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జేబుకు బ్యాడ్జిని ధరించి విధులకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ సిబ్బంది ఎన్టీఆర్ జిల్లా ప్యాక్స్ ఎంప్లాయిస్ జనరల్ సెక్రెటరీ ఎస్ కొండలు శర్మ పాల్గొన్నారు.

కుక్కలకు యాంటీ రేబీస్ టీకాలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : జూనోటిక్ వ్యాధుల గురించి, జూనోటిక్ రోగాల బారిన పడకుండా ప్రజలను అప్రమత్తం చేయడమే జూనోసిస్ డే ప్రధాన ఉద్దేశం అని నందిగామ డిడి డాక్టర్ యూజీ కష్ణమూర్తి తెలిపారు. గుంటుపల్లిలో యాంటీ రాబిస్ వ్యాక్సినేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా పెంపుడు కుక్కలకు వ్యాక్సిన్స్ వేశారు. ఈ కార్యక్రమంలో నందిగామ డిడి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని పశువైద్యశాలలో, ప్రాంతీయ పశు వైద్యశాలలో, వెటర్నరీ పోలి క్లినిక్స్‌లో వెటర్నరీ సూపర్ స్పెషాల్టీ హాస్పిటల్స్ వద్ద ఉచితంగా టీకాలు వేయడానికి ఏర్పాట్లు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల 70 వేల యాంటీ రేబిస్ టీకాలు సిద్ధం చేశామని స్పష్టం చేశారు. మరిన్ని వివరాలకు టోల్ ఫ్రీ నెంబర్ 1962ను లేదా దగ్గర్లోని పశువైద్యశాలలో గానీ, సమీప రైతు సేవా కేంద్రంలో గానీ సంప్రదించాలని పశువుల పెంపకం దారులకు, రైతులకు, ప్రజలకు, పశువైద్యులకు సూచించారు.

నందిగామలో...

నందిగామ : నందిగామ డివిజన్ పశుసంవర్ధక శాఖ ఇన్చార్జ్ డిడి. డాక్టర్.కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ప్రపంచ జూనోసిస్ డే వ్యాక్సినేషన్ కార్యక్రమం లో భాగంగా నందిగామలో గల ప్రభుత్వ పశు వైద్యశాల (ఎవిహెచ్)లో కుక్కలకు యాంటీ రేబిస్ వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ డిడి. డాక్టర్ కష్ణమూర్తి మాట్లాడుతూ ప్రపంచ జూనోసిస్ డే సందర్భంగా జులై - 6 తారీఖున మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సౌజన్యంతో ప్రతి సంవత్సరం జంతువుల నుండి మనుషులకు సంక్రమించే వ్యాధుల నివారణకు కుక్కలకు రేబిస్ వ్యాక్సిన్ వేస్తున్నట్లు తెలిపారు.

విత్తన, ఎరువుల షాపుల్లో తనిఖీ

ప్రజాశక్తి - తిరువూరు : వ్యవసాయ శాఖ అధికారులు, విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్సు మెంట్ టీమ్ బృందం శనివారం తిరువూరు మండలంలోని విత్తనాలు, ఎరువుల షాపులను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. వ్యవసాయ సహాయ సంచాలకులు జి.కెనడి, ఎఒ పి.పద్మ, ఎన్ ఫోర్సు మెంట్ బృంద సభ్యులు ఎస్.వెంకటేశ్వర్లు, ఎస్.బాబ్జి బాల చందరరావు, షాపుల్లో విత్తనాలు, ఎరువుల మాన్యుఫాక్చరింగ్ యూనిట్‌ను తనిఖీ చేశారు. విత్తన షాపులో అనుమతి పత్రాలు లేని రూ.50,976 విలువగల 28.025 కిలోల విత్తనాలను సీజ్ చేసినట్లు ఎఒ పద్మ తెలిపారు. స్టాక్ రిజిస్టరు, డెలివరీ చలాన్లు ఇన్వాయిస్‌లు, సోర్స్ సర్టిఫికెట్‌లు, బిల్లు పుస్తకాలు వెరిఫై చేశామన్నారు. గరిష్ఠ అమ్మకపు ధర కన్నా ఎక్కువకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని డీలర్లను హెచ్చరించినట్లు ఆమె పేర్కొన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న అధికారులు

ప్రతిరోజూ స్టాక్ బోర్డు అప్డేట్ చేయాలని, విత్తనాలను కొనుగోలు చేసిన ప్రతి రైతుకు బిల్లు తప్పని సరిగా ఇవ్వాలని చెప్పినట్లు ఆమె చెప్పారు. నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అమ్ముతున్నట్లు గుర్తిస్తే సదరు డీలర్ లైసెన్సు రద్దు చేస్తామని డీలర్లకు హెచ్చరికలు జారీచేశామన్నారు.

ఉపాధి కార్మికుల బకాయిలను విడుదల చేయాలి

ప్రజాశక్తి ఎ.కొండూరు : ఉపాధి హామీ కార్మికులకు మే నుంచి ఇప్పటివరకు ఏడు వారాల డబ్బులు చెల్లించలేదని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో మందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పానెం ఆనందరావు మాట్లాడుతూ మండలంలో ఉపాధి కార్మికులకు నాలుగు కోట్ల 50 లక్షల రూపాయలు రావాల్సి ఉండగా ప్రభుత్వం కనీసం కూలీల గురించి పట్టించుకోవటం లేదని, ఏడు వారాలు డబ్బులు రాకపోతే కూలీలు ఎలా బతుకుతారని ఆనందరావు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో వ్యవసాయ పనులు లేక ఉపాధి కూలీలు ఇండ్ల దగ్గరే ఉంటున్నారని వారికి వెంటనే పని కల్పించాలని, ఉపాధి కూలీలకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ఆనందరావు డిమాండ్ చేశారు. ఒక జాబు కార్డుకు 100 రోజులు పని దినాలు సరిపోవటం లేదని, ఒక కుటుంబంలో ముగ్గురు ఉంటే 30 రోజులకే పని దినాలు అయిపోతున్నాయని అన్నారు. ఒక జాబు కార్డుకి 200 రోజులు పని దినాలు కల్పించాలని ప్రభుత్వం ఈ విషయంలో వెంటనే



ధర్నా నిర్వహిస్తున్న ఉపాధి కార్మికులు

స్పందించి పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆనందరావు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అనంతరం మండల సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరరావు, రైతు సంఘం మండల కార్యదర్శి ఆళ్ల అమ్మిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలు భూక్యా జమలమ్మ, సోనికి, ఎస్. ఆనందరావు, గోపి, కృష్ణవేణి, ఉదయ్, మరియమ్మ, దుర్గారావు, ఎం.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి సరఫరాలో అధికారుల తీరుపై ఎంఎల్ఎ అసహనం

ప్రజాశక్తి - నందిగామ : పట్టణంలోని పురపాలక సంఘం పరిధిలోని మంచినీటి మంచినీటి సరఫరా చేసే రిజర్వాయర్లు, సంపులను ఎమ్మెల్యే సౌమ్య స్వయంగా మంచినీటిని పరిశీలించారు. ఆర్సి క్లోరిన్ టెస్ట్ పరిశీలించారు. సక్రమంగా మంచినీరు విడుదల చేయకపోవటంపై అధికారుల తీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదేశాల మేరకు సంబంధిత మంచినీటి నమూనాలను తీయించి రీజనల్ లేబరేటరి, మెడికల్ కాలేజి క్యాంపస్ గుంటూరుకు పంపవలసిందిగా ఆదేశించారు. సదరు ఆదేశాల మేరకు సదరు నీటి నమూనాలను రీజనల్ పిహెచ్ లేబరేటరి, మెడికల్ కాలేజి క్యాంపస్ గుంటూరు వారికి పంపగా వారు పరిశీలించారు. పట్టణంలోని వాటర్ ప్లాంట్ యజమానులకు నీటి నమూనాలను రీజనల్ పీహెచ్ లేబరేటరి, మెడికల్ కాలేజి



అధికారులతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ సౌమ్య

క్యాంపస్ గుంటూరు వారికి పంపి సర్టిఫికేట్ తీసుకోని కార్యాలయానికి అందజేయాలని నోటీసులు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ హేమమాలిని, వివిధ హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ముమ్మరంగా వ్యవసాయ పనులు

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల, వీరులపాడు మండలాల్లో వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఎట్టకేలకు ఆలస్యంగానైనా వర్షాలు కురవటంతో మెట్ట పంటలు జీవం పోసుకున్నాయి. ఈ ప్రాంతంలో తొలకరిలో మెట్ట పంటగా పెసర, మొక్కజొన్న, మినుము పంటలు సాగుచేశారు. పెసర 4 వేల ఏకరాలు, మొక్కజొన్న 4 వేల ఎకరాలు సాగుచేశారు. ప్రధాన వాణిజ్య పంటగా 15 వేల ఎకరాల్లో పత్తి పంట సాగు చేశారు. ప్రస్తుతం ఋతుపవనాల ప్రభావంతో పాటు, అల్పపీడన ప్రభావంతో అడపాదడపా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో విత్తనాలు మొలకెత్తి ఏపుగా పెరుగుతున్నాయి. పెసర, పత్తి పొలాల్లో కలుపు మొక్కల పెరగకుండా అరకలతో పైపాటు చేస్తున్నారు. కూలీలతో కలుపు తీయిస్తున్నారు. చిరుజల్లులు కురిస్తే మెట్ట పంటలకు ఢోకా ఉండదని రైతులు అంటున్నారు. శుక్రవారం కంచికచర్ల, వీరులపాడు ప్రాంతాల్లో ఓ మోస్తరు వర్షం కురిసింది. మరో వారం పదిరోజుల్లో పంటలకు బలం చేకూర్చేందుకు కాంప్లెక్స్ ఎరువులు వేసేందుకు రైతులు సిద్ధమౌతున్నారు. ఇందుకోసం పెట్టబడికి కావాల్సిన నగదు కోసం బ్యాంకుల వద్దకు, ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు.

బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : భారతదేశ తొలి ఉప ప్రధాని, మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ బాబూజగజ్జీవన్ రాం వర్ధంతి వేడుకలను వసంత యువసేన ఆధ్వర్యంలో రెడ్డిగూడెం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. రిజర్వేషన్లు పక్కదారి పట్టకుండా సక్రమంగా వారికే అందేలా అమలు చేసిన దళితుల ఆరాధ్య దైవం, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ అని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వసంత యువ సేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** బాబు జగ్జీవన్ రావ్ వర్ధంతిని పరిష్కరించుకొని ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం కొండపల్లి మున్సిపాలిటీ బి కాలనీలో, ఇబ్రహీంపట్నం శక్తి నగర్‌లో టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య స్థానిక పార్టీ నేతలతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. **విస్సన్నపేట :** డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమం కెవిపిఎస్ ఆధ్వర్యంలో విస్సన్నపేట స్థానిక అంబేద్కర్ సర్కిల్లో ఆయన విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించిన కెవిపిఎస్ జిల్లా నాయకులు మేకల జ్ఞాన రత్నం. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు రైతు సంఘం మండల నాయకులు గద్దల రామకృష్ణ, బాణావత్ రాము పాల్గొన్నారు. **వన్‌టౌన్ :** వైసిపి పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త జనాబ్ షేక్ ఆసిఫ్ ఆధ్వర్యంలో వైసిపి పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో శనివారం జరిగింది. **జగ్గయ్యపేట :** బస్టాండ్ వద్ద ఉన్న జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య నివాళులర్పించారు. ప్రభుత్వ మాజీ విప్ సామినేని ఉదయభాను,నివాళులర్పించారు. **మైలవరం :** మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని శనివారం మైలవరంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, వైసిపి, వివిధ సంఘాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

అతిసార కేసు నమోదు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జగ్గయ్యపేట ప్రాంతంలో శనివారం ఒక అతిసార కేసు నమోదైనట్లు వైద్యులు తెలిపారు. షేర్ మహమ్మద్ పేట గ్రామానికి చెందిన కట్టమూరు లక్ష్మి వాంతులు విరోచనాలతో డయేరియా బారిన పడ్డారు ప్రస్తుతం ఆస్పత్రిలో మూడు యాక్టివ్ కేసులు ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హెచ్ఐవి బాధిత పిల్లలకు జులై మాసానికి పౌష్టికాహారాన్ని శనివారం అందజేసినట్లు ఆ సంస్థ వ్యవస్థాపకులు, సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాస రావు తెలిపారు. ప్రస్తుతం రూ.ఆరు వేల విలువైన ఆహార సామాగ్రిని బాలలకు అందజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో సామజిక అభివృద్ధి కార్యక్రమాలపై అవగహనకు విచ్చేసిన ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు విశ్వస్థితాంక్, వెంకట సాయి, శ్రేయస్సు సిబ్బంది రామకృష్ణ, విజయకుమారి, లక్ష్మి, ట్రస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సత్క్రియ హోమియోపతి, వెల్‌నెస్ క్లినిక్ ప్రారంభం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి పట్టణంలో నూతనంగా సత్క్రియ హోమియోపతి, వెల్నెస్ క్లినిక్ ప్రారంభిం చారు. శనివారం టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య చేతుల మీదుగా అట్టహాసంగా వైద్యశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండపల్లి పరిసర ప్రాంతంలో ఉన్న ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్యశాలను ప్రారంభించిన డాక్టర్ రాజేష్, కిరణ్మయిలను అభినందించారు. డాక్టర్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ప్రతి శనివారం ఉదయం 10 గంటల నుండి 5 గంటల వరకు, ప్రతి ఆదివారం ఉదయం 10గంటల మధ్యాహ్నం 2 గంటల వరకు కొండపల్లి పట్టణంలో క్లినిక్ సేవలో అందుబాటులో ఉంటాయని తెలిపారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

ప్రజాశక్తి - నందిగామ : క్రీడలతో మానసిక ఉల్లాసం, ఆరోగ్యం లభిస్తుందని, క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలని నందిగామ నియోజకవర్గ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. శనివారం నందిగామ పట్టణం కాకాని వెంకటరత్నం కళాశాలలో జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ వాలీబాల్ ఛాంపియన్ షిప్ (ఇంటర్-డిస్టిక్)ను తంగిరాల సౌమ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలతో మంచి భవిష్యత్ ఉంటుం దని, స్పోర్ట్స్ కోటాలో ఉన్నత ఉద్యోగాలు సాధించవచ్చని తెలిపారు. వాలీబాల్ అసోసి యేషన్ సభ్యులు క్రీడాభివృద్ధికి చేస్తున్న కృషి మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఏచూరి రాము, శాఖమూరి స్వర్ణలత, వాసిరెడ్డి ప్రసాద్, కాసర్ల లక్ష్మీనారాయణ, పిడి వాసిరెడ్డి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

లక్ష్యం వైపు అడుగులు వేయాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని జివిజెజెడ్‌పి బాయ్స్ హైస్కూల్‌లో శనివారం ప్రజాపిత బ్రహ్మ కుమారీ ఈశ్వరీయ విశ్వ విద్యాలయం నుండి విచ్చేసిన కుమారి వాణి యోగా మెడిటేషన్ పోసిటివ్ థింకింగ్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని 8,9,10వ తరగతి వరకు గల 200 మంది విద్యార్థులకు యోగాపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నెగటివ్ ఆమోషన్స్‌ని తగ్గించి పాసిటివ్ ఎనర్జీని ఎలా పెంపొందించుకోవాలి అనే విషయాన్ని నేర్పించారు. ప్రతీరోజూ ఒక్క 5 నిమిషాలు యోగా చెయ్యాలని, లక్ష్యం వైపు అడుగులువేయాలని, విజయం సొంతం చేసుకోవాలని అన్నారు. పాఠశాల ఇన్‌ఛార్జి హెచ్ఎం కె.హనుమంతరావు, ఉపాధ్యాయులు సయ్యద్ మౌలాలి, శంకర్రావు పాల్గొన్నారు.

బాబూ జగ్జీవన్‌రామ్‌కు నివాళులు

ప్రజాశక్తి-చల్లపల్లి : మాజీ భారత ఉప ప్రధాని, స్వతంత్ర సమరయోధుడు సంఘసంస్కర్త పీడిత వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని శనివారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చల్లపల్లి మండలం లక్ష్మీపురం శివారు రామనగరం దళితవాడ వద్ద గల డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఎంఎస్‌పి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొక్కిలిగడ్డ నవీన్, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షులు కొడాలి ఏలియా,చల్లపల్లి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కొల్లూరి సురేంద్ర, ఏఐఎం గుంటూరు రవికుమార్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే చల్లపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి, కార్యదర్శి పీవీ.మాధవేంద్రరావు, శానిటరీ ఇన్స్ పెక్టర్ కె.సుధాకర్, టీడీపీ నేత కోట సత్యనారాయణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** దేశ ఉపప్రధాని, బడుగు బలహీన వర్గాల నాయకునిగా బాబు జగజ్జీవన్రామ్ చేసిన సేవలు ఎనలేనివని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్ కీర్తించారు. జగ జీవన్రామ్ వర్ధంతి పురస్కరించుకుని ఉయ్యూరులో శనివారం ఏర్పాటు చేసిన కార్య క్రమంలో ఆయన పాల్గొని జగజ్జీవన్రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిం చారు. 5వ వార్డు కౌన్సిలర్ పరిమి సలోమి సంతోషి, టీడీపీ నాయకులు జంపన శ్రీనివాసరావు, రాజులపాటి ఫణి, అజ్మతు ల్లా, తేజ, తిరుపతిరావు, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-తోట్లవల్లూరు :** జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా శనివారం టిడిపి, వైసిపి నాయకులు జగజీవన్ రామ్ విగ్రహానికి పూలమాల లు వేసి నివాళులర్పించారు. టిడిపి నాయకులు వీరంకి వెంకట గురుమూర్తి రాష్ట్ర బీసీ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి, మండల రైతు అధ్యక్షులు నేక్కలపూడి మురళి, మాజీ ఉప సర్పంచ్ చిరుమామిళ్ల మోహన్ మంజు,పార్టీ గ్రామ సెక్రెటరీ వల్లూరు రాంబాబు తదితరులు పాల్గొన్నారు. అలాగే వైసిపి నాయకుల ఆధ్వర్యంలో నిర్వహిం చిన కార్యక్రమంలో జెడ్పిటిసి జొన్నల రామ్మోహన్ రెడ్డి, గ్రామ సర్పంచి పెనుమత్స రాధిక, ఎంపీటీసీ మల్లంపల్లి వెంకటేశ్వరరావు, మాజీ జడ్పిటిసి మోర్ల రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** అవనిగడ్డ నేరేళ్ల పాలెం బస్టాప్ వద్ద ఉన్న బాబు జగజీవన్ రామ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ పూలదండలు వేసి నివాళులర్పించారు. నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రాం, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు గుడివాడ శివరావు, బం డే రాఘవ బడే సుబ్బారావు పాల్గొన్నారు. టిడిపి కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో వెంకటేశ్వరరావు కర్ర సుధాకర్ జగజీవన్ రామ్ చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఎస్సీ సెల్ జిల్లా నాయకులు మాచవరపు ఆదినారాయణ, పార్టీ నాయకులు బండే రాఘవ, మేడికొండ విజయ్, మండలి రామ్మోహన్రావు పాల్గొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఆ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నలకుర్తి రమేష్, అవనిగడ్డ మాజీ సర్పంచ్ నలకుర్తి పధ్వి రాజు జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, పార్టీ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, అవనిగడ్డ మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** పెంజెంద్ర రోడ్డులో గల బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహానికి బుల్లా కింగ్, గుడివాడ నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు షేక్ నాగూర్, మాదిగ సామాజిక వర్గ నేతలు ప్రశాంతి, రాయళ్ళ ప్రభాకర్, పేరయ్య, జగజ్జీవన్ యూత్ తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. **ప్రజాశక్తి - గుడివాడ :** గుడివాడ తెలుగుదేశం పార్టీ ప్రజా వేదిక కార్యాలయంలో జగ్జీవన్ చిత్రపటానికి పూలమాలలతో టిడిపి, జనసేన పార్టీల నేతలు ఘనంగా నివాళులర్పించారు. టిడిపి నాయకులు మేరుగు మోజెస్, డేవిడ్, నరసింహారావు, మద్దాలి ఇస్సాక్, మజ్జాడి నాగరాజు, అడుసుమిల్లి శ్రీనివాస్, పొట్లూరి కష్ణారావు, సయ్యద్ జబీన్, సిరిపురపు తులసీరాణి, జనసేన పార్టీ నాయకులు సాయన రాజేష్, కొదమల గంగాధర్ పాల్గొన్నారు.


అవనిగడ్డలో...


ఉయ్యూరులో...


చల్లపల్లిలో...



రోడ్ల నిర్మాణం చేపట్టాలని వినతి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండల కేంద్రమైన గుడ్లవల్లేరు జగనన్న కాలనీలో రోడ్ల నిర్మాణం చేపట్టాలని కోరుతూ తాసిల్దార్ కి శనివారం వినతి పత్రాన్ని అందజేశారు. గత ప్రభుత్వం పేదలకు 1077 ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారని, లబ్ధిదారులు ఆ స్థలాల్లో పక్కా ఇల్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నారన్నారు. అయితే రోడ్ల నిర్మాణం లేకపోవడంతో వర్షం కురిస్తే ఇంటి నుండి బయటకు రావడానికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. విద్యార్థులు స్కూళ్లకు, కాలేజీలకు, ఉద్యోగులకు కూలి పని వెళ్లేందుకు నరక వేతనం పడుతు న్నారన్నారు.. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ జగనన్న కాలనీ వాసులు తాసిల్దార్ సునీల్ కుమార్ కు వినతి పత్రాన్ని అమలు చేశారు. ఈ కార్యక్రమంలో గుడివాడ నియోజకవర్గం తెలుగు యువత ఉపాధ్యక్షులు నాగూర్, కాలనీ వాసులు ఉన్నారు.

జాబ్‌మేళా ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఈనెల 9న అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో నిర్వహించే జాబ్ మేళాకు సంబంధించిన ఏర్పాట్లను గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండ లి వెంకట్ రామ్, అంజనాస్ ఫౌండేషన్ చైర్మన్ బచ్చు నవీన్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో నిరుద్యోగ యువతీ యువకులకు విస్తత ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు.


పుస్తకాలు అందిస్తున్న ఎంఎల్ఎ వర్ల కుమార్ రాజా

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-పమిడిముక్కల : ప్రభుత్వం కల్పించే రాయితీలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా అన్నారు. పమిడిముక్కల మండలంలోని పెనుముచ్చ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు నోటు పుస్తకాలు బ్యాగులు పంపిణీ చేశారు. చంద్రబాబునాయుడుతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పద్మ రాణి, శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రాజులపాటి శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు పెద్దలు పాల్గొన్నారు.

విద్యుత్ బిల్లుల చెల్లింపులపై అవగాహన

ప్రజాశక్తి-చల్లపల్లి : విద్యుత్ వినియోగదారులు ఇకనుండి విద్యుత్ బిల్లులను ఏపీసీపీడీసీఎల్ కన్స్యూమర్ యాప్ ద్వారా చెల్లించాలని విద్యుత్ శాఖ ఉయ్యూరు డివిజన్ ఈఈ డీ.కష్ణనాయక్ తెలిపారు. శనివారం చల్లపల్లి మండలం లక్ష్మీపురం శివారు రామానగరంలో ఈఆర్ఓ కార్యాలయం వద్ద వినియోగదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. రిజర్వ్ బ్యాంకు మార్గదర్శకాలు అనుసరించి ఇకనుండి విద్యుత్ బిల్లులు చెల్లించేందుకు ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం యాప్ ఉపయోగించకూడదని వివరించారు. గూగుల్ ప్లే స్టోర్ నుంచి తమ ఏపీసీపీడీసీఎల్ యాప్ సెల్ ఫోన్లలో డౌన్లోడ్ చేసుకుని తద్వారా బిల్లులు చెల్లించాలని సూచించారు. కార్యక్రమంలో డీఈఈ పులి శివ నాగేశ్వరరావు, ఈఆర్ఓ ఎంవీ కిరణ్ కుమార్, చల్లపల్లి ఏఈఈ కన్నంరెడ్డి అరవింద్ కుమార్, ఘంటసాల ఏఈ పీ రవికుమార్, పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధికి తోడ్పడాలి : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : రెవిన్యూ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి జిల్లా అభివద్ధికి తోడ్పడాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్ఓ చంద్రశేఖరరావులతో కలిసి ఆర్డీవోలు, తహసిల్దార్లతో భూముల అలీనేషను, ముటేషన్, నీటి పన్ను వసూలు, సమగ్ర కుల ధ్రువీకరణ పత్రాలు జారీ తదితర రెవిన్యూ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.మండలాల వారీగా ఉన్న భూములు, వాటి స్థితిగతులను అడిగి తెలుసుకోవడంతో పాటు అందుకు సంబంధించిన రేఖా చిత్రపటాలను కూడా జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమలు, రైల్వే లైన్లు, రహదారుల తదితర అభివద్ధి పనులు చేపట్టుటకు అవసరమైన భూములను కేటాయించడం కోసం అలినేషన్, ముటేషన్ తదితర ప్రతిపాదనలను వచ్చే వారంలోగా సిద్ధం చేసి పంపాలని సూచించారు.అలాగే 1433, 1434 ఫసలీల నీటి పన్నులు రైతుల నుండి కోట్లాది రూపాయలు వసూలు చేయవలసి ఉందని, ఇప్పటివరకు కేవలం 6 లక్షలు రూపాయలు మాత్రమే వసూలు చేశారని, నీటి పన్ను చెల్లించుటకు రైతులు సిద్ధంగా ఉన్నారని, సాగునీటి కాలువలు బాగు చేయించాలని వారు కోరుతున్నారని, ఆ దిశగా దష్టి సారించి త్వరితగతిన నీటి పన్ను వసూలు చేయాలన్నారు. ముఖ్యంగా మచిలీపట్నం డివిజన్లో 14 కోట్ల రూపాయల వరకు నీటి పన్ను వసూలు కావాల్సి ఉందని చెప్పారు.సమగ్ర కుల ధవీకరణ పత్రం జారీలో చాలా జాగ్రత్తలు పాటించాలని, రోజుకు 5 నుంచి 7 ధ్రువీకరణ పత్రాలు మాత్రమే జారీ చేయాలని అది కూడా సరిగా చేయకపోవడం సరైంది కాదని స్పష్టం చేశారు.ఇకపై ప్రతి శుక్రవారం తాను రెవెన్యూ అంశాల పైన సమీక్షించడం జరుగుతుందని అందుకు తగ్గట్టుగా ప్రతి రెవెన్యూ అధికారి వారికి అప్పగించిన పనులను పూర్తి చేసి, సంబంధిత రికార్డులతో సంసిద్ధంగా ఉండాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరు ఆర్డిఓలు ఎం. వాణి, పి పద్మావతి, డి రాజు, ఏపీఐఐసీ డిప్యూటీ జోనల్ మేనేజర్ ఎం మధు, పలువురు తహసీల్దారులు పాల్గొన్నారు.

పెంపుడు కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలు


మోపిదేవిలో...

ప్రజాశక్తి-చల్లపల్లి : పెంపుడు కుక్కలకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని పశువర్ధక శాఖ చల్లపల్లి సబ్ డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ నల్లూరి భార్గవ్ అన్నారు. ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక పశు వైద్యశాలలో పెంపుడు కుక్కలకు యాంటీ రాబిస్ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుక్కల ద్వారా మనుషులకు ఎలాంటి వ్యాధులు సోకకుండా ఉండాలంటే యాంటీ రేపిస్ట్ టీకాలు తప్పనిసరిగా వేయించాలని యజమానులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి, పశు వైద్యులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మోపిదేవి :** మండల కేంద్రమైన మోపిదేవిలోని పశు వైద్యశాలలో ప్రపంచ జూనోసిస్ డే సందర్భంగా 74 పెంపుడు కుక్కలకు ఉచితంగా రేబిస్ వ్యాక్సిన్ వేశామని మోపిదేవి పశు వైద్యశాఖ అధికారి ఎం నందకిషోర్ తెలిపారు. శనివారం ఉదయం 9 గంటలకు పశు వైద్యశాలలో గ్రామ సర్పంచ్ నందిగం మేరీ రాణి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మోపిదేవి జడ్పిటిసి ఏం మల్లికార్జునరావు, మోపిదేవి పాలకేంద్రం ప్రెసిడెంట్ బొందలపాటి వెంకటేశ్వర ప్రసాద్, గ్రామ ఉపసర్పంచ్ కోనేరు సుందర్ సింగ్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నడకుదుటి జనార్దన్ రావు డాక్టర్ నందకిషోర్ సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా గన్నవరంలోని ఎన్టీఆర్ పశు వైద్య కళాశాలకు చెందిన బోధనాసుపత్రి యందు పెంపుడు జంతువులైన కుక్కలకు ఉచితంగా టికాలు వేశారు. ఈ సందర్భంగా పశు వైద్య కళాంశాల అసోసియేట్ డీన్ డా. పి.వి.ఎస్. కిషోర్ మాట్లాడుతూ ప్రజలతో పెంపుడు కుక్కలకు వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ముఖ్యంగా వీధికుక్కలు, పిచ్చికుక్క కాటుకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం 158 పెంపుడు జంతువులకు ఉచిత యాంటీ రాబిన్ టీకాలను వేశారు. అసోసియేట్ ప్రొఫెసర్ డా. బిందు కిర్మయి, డాక్టర్ శ్రీ హర్ష, వైద్యాధికారి ముస్తాబాద్, పశు వైద్యులు, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

చిన్నారులకు న్యూట్రిషన్ ఫుడ్ అవసరం

ప్రజాశక్తి-ఉయ్యూరు : చిన్న వయస్సు పిల్లలకు న్యూట్రిషన్ ఫుడ్ ఎంతో అవసరమని ప్రముఖ పిల్లల వైద్యు డు పి.పవన్ కళ్యాణ్ అన్నారు. ఎంకె ఇంగ్లీషుమీడియం స్కూల్, ఎడ్యుకేషనల్ ఇనిస్టి ట్యూషన్లో శనివారం నిర్వహించిన హెల్త్ అండ్ న్యూట్రిషన్ క్యాంపులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పిల్లలకు న్యూట్రిషన్ ఫుడ్ అవసరాన్ని ఆయన సవివరంగా తెలియజేశారు. ఈసందర్భంగా చిత్రన్ వారి న్యూట్రిషన్ ఫుడ్, క్రేయాన్స్ అందజేశారు. స్కూల్ డైరెక్టర్ ఎంకె బాబు, చిల్రెన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



చిన్నారులకు చిన్నారులకు న్యూట్రిషన్ ఫుడ్ అందజేసు న్న డాక్టర్ పవన్ కళ్యాణ్

సమస్యలు తిష్ట

విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశం ఈ నెల 10న జరుగుతుంది. ఐదు నెలల తరువాత మరలా ఇప్పుడు కౌన్సిల్ సమావేశం జరుగుతోంది. గత జనవరి 30న కౌన్సిల్ సాధారణ సమావేశం జరగగా, ఫిబ్రవరిలో తాత్కాలిక బడ్జెట్ సమావేశం జరిగిన విషయం తెలిసిందే. ప్రతి మూడు మాసాలకు నిర్వహించాల్సిన సమావేశాన్ని, ఎన్నికలు కారణంగా సకాలంలో నిర్వహించలేకపోయారు. అప్పటి నుంచి నేటి వరకు ప్రజాసమస్యలను పట్టించుకున్న నాధుడే లేడు. ప్రస్తుతం జరుగుతున్న కౌన్సిల్ సమావేశానికి పూర్తి అయిన ప్రధాన ఎజెండాపై నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మీ ఆయా విభాగాధిపతులతో శుక్రవారం తన చాంబర్‌లో సమావేశం నిర్వహించి, అజెండాలోకి వచ్చిన ప్రతిపాదనలు, కార్యాలయం వైపు నుంచి వచ్చే ప్రతిపాదనలపై చర్చించారు. అదనపు అజెండాలోకి సభ్యుల నుంచి తీసుకోవాల్సిన ప్రతిపాదనలను శనివారంతో సెక్రటరీ సెల్ ముగించింది. 64 డివిజన్ల పరిధిలోని ఆయా కార్పొరేటర్లు వారి వారి డివిజన్లలో ఉన్న సమస్యలపై ప్రతిపాదనల రూపంలో అజెండాలోకి తీసుకొచ్చారు. అయితే ఈ సారి ఎక్కువ మంది కార్పొరేటర్లు కౌన్సిల్ దృష్టికి ప్రతిపాదనలు తీసుకురావడానికి అంతగా సుముఖుత చూపించలేదు. మొదటి నుంచి మొక్కుబడి కౌన్సిల్ సమావేశాల వల్ల ప్రయోజనం ఏమిటనే దిశగా కార్పొరేటర్లలో, అధికారుల్లో చర్చ జరుగుతుంది. సమస్యల పరిష్కారం పట్ల ఈ కౌన్సిల్ చూపుతున్న శ్రద్ధ ఏపాటిదోననే చర్చ ఆయా రాజకీయపక్షాల్లో లేకపోలేదు. అనేక సమస్యలు ఎదురు చూస్తూనే ఉన్నాయి. కలుషితమైన నీరు, దెబ్బతిన్న డ్రైనేజి, శిథిలావస్థకు చేరుకున్న మంచినీటి పైప్‌లైన్లు, సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, శానిటేషన్ సమస్య, భర్తీ చేసుకోవాల్సిన శానిటేషన్ కార్మికుల సమస్యలు నూతన రాష్ట్ర ప్రభుత్వం వచ్చి నెల రోజులు దాటుతున్నా పరిష్కారం కాలేదు. ఇటీవల కాలంలో చేసిన వర్క్‌ అన్నింటికీ కలుపుకొని సుమారు రూ. వంద కోట్ల వరకు బిల్లులు చెల్లించాల్సి ఉందని కాంట్రాక్టర్లు వ్యక్తం చేస్తున్నారు. ఒక్క బిల్లు కూడా చెల్లించరాదని రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు ఒక్క పనికి ఎస్టిమేషన్ కానీ, పని చేయించడం కానీ లేదని ఇంజినీరింగ్ అధికారులు వ్యక్తం చేస్తున్నారు. ఈ

వీక్షణం

సమస్యలపై ఎంత వరకు కౌన్సిల్‌లో చర్చకు వస్తాయనేది ప్రశ్నార్ధకమేనని గత అనుభవాలు విధితం చేస్తున్నాయి. అయితే రాష్ట్రంలో మారిన రాజకీయాల కారణంగా కౌన్సిల్‌లో అధికార వైసిపి దూకుడుకు కొంత కళ్లెం పడినట్లేనని స్వయంగా పలువురు వైసిపి కార్పొరేటర్లు వ్యక్తం చేస్తున్నారు. ఇదే క్రమంలో నూతనంగా ఎన్నికయిన మిత్రపక్షాల కూటమి ముగ్గురు ఎమ్మెల్యేలు (ఇద్దరు టిడిపి, ఒకరు బిజెపి) ఈ కౌన్సిల్ సమావేశంలో ఎక్స్ అఫిషియో మెంబర్లగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఆ తరువాతనే వారికి కౌన్సిల్‌లో గుర్తింపు, ఓటు బలం ఉంటుంది.

స్టాండింగ్ కమిటీ నూతన సభ్యుల ఎన్నికపై విఎంసిలో ఆసక్తికర చర్చ జరుగుతుంది. ఈ నెల 9న పోలింగ్, అదే రోజున అధికారులు ఫలితాలు వెల్లడిస్తారు. అభ్యర్థులు (కార్పొరేటర్లు) దాఖలు చేసిన నామినేషన్ల ఉపసంహరణ తేదీ ముగిసిన ఈ నెల 5వ తేదీ నాటికి పోటీలో ఏడుగురు అభ్యర్థులు (కార్పొరేటర్లు) ఉన్నారు. ఆరుగురు వైసిపి, ఒకరు టిడిపి వారు పోటీలో ఉన్నారు. టిడిపి తరుపున చెన్నగిరి రామమోహన్‌రావు ఆపార్టీ వ్యూహాత్మకంగానే పోటీలోకి దింపింది. నగరపాలక సంస్థ ఏర్పడిన ఈ 43 వేళ్ల చరిత్రలో ఏనాడూ స్టాండింగ్ కమిటీకి ఎన్నికలు జరిగిన దాఖలాలు లేవని సీనియర్ నాయకులు వ్యక్తం చేస్తున్నారు. స్టాండింగ్‌కమిటీలో తమకు చోటు కల్పించాలని కోరడం, చివరకు పోటీలో ఉంచడం, తాము గెలుస్తామనే ధీమాను అతి తక్కువుగా 13 మందిగా ఉన్న టిడిపి కార్పొరేటర్లు వ్యక్తం చేస్తుండటం గమనార్హం.

నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పదోన్నతిపై ఈనెల 3వ తేదీన (బుధవారం)శ్రీకాకుళం జిల్లా కలెక్టర్‌గా బదిలీపై వెళ్లారు. ఇన్‌చార్జి కమిషనర్‌గా అదనపు కమిషనర్ (జనరల్) డాక్టర్ ఎ మహేష్ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. విఎంసికి నూతన కమిషనర్‌గా ఎవరొస్తారనే చర్చ జరుగుతుంది. ప్రస్తుతం వరకు గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్‌గా ఉన్న కీర్తి చేకూరి, అలాగే ఎన్‌టిఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ (జెసి) డాక్టర్ సంపత్‌కుమార్‌తోపాటు రాజమండ్రి కమిషనర్‌గా పని చేస్తున్న వారు కూడా ఇక్కడకు రావడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. విజయవాడ నగరానికి చెందిన రాజమండ్రి కమిషనర్ ఇక్కడకు వచ్చేందుకు తనదైన శైలిలో పావులు కదుపుతున్నట్లు తెలిసింది. అన్నీ కూడా సక్రమంగా ఉంటే ఒకటి, రెండు రోజుల్లోనే నూతన కమిషనర్ వచ్చే అవకాశాలు లేకపోలేదని విఎంసిలోని అధికారుల్లో చర్చ లేకపోలేదు. ఒకవైపున రాజకీయ మార్పులు, మరొక వైపున అధికారుల బదిలీల నడుమ నగరపాలక సంస్థ పాలన ఎప్పటికీ గాడిలో పడుతుందో ప్రశ్నార్ధకంగా మారింది.

- రాజు

ప్రముఖ చిత్రకారుడు బొండాకు బంగారు నంది, పినాకిల్ అవార్డులు



ప్రజాశక్తి - భవానీపురం : భవానీపురం హెచ్.బీ.కాలనీకి చెందిన ప్రముఖ చిత్ర కారుడు, గిరిజన గీతశిల్పి బొండా జగన్మోహన రావుకు ప్రతిష్టాత్మకమైన సూర్య చంద్ర కల్చరల్ ఆర్గనైజేషన్ వారి బంగారు నంది అవార్డు, కలకత్తాకు చెందిన డ్రీమ్ పెయింట్ బ్రష్ వారి పినాకిల్ హానర్ అవార్డు కూడా ఆయనకు లభించింది. ఈ రెండు అవార్డులను ఆయన శనివారం కొరియర్ ద్వారా అందుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బొండా జగన్మోహన్‌రావు మాట్లాడుతూ హైదరాబాదుకు చెందిన సూర్యచంద్ర కల్చరల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో తనకు లెజెండరీ ఆర్టిస్ట్ అవార్డును ఇచ్చి బంగారు నందితో సత్కరించారన్నారు. కోల్‌కతాకు చెందిన డ్రీమ్ పెయింట్ బ్రష్ సంస్థ వారు నిర్వహించిన ఆన్‌లైన్ ఎగ్జిబిషన్ కం ఆర్ట్ కాంపిటీషన్‌లో ఎగ్జిబిషన్ విభాగానికి సంబంధించి అత్యున్నతమైన పినాకిల్ హానర్ అవార్డు, ప్రశంసా పత్రం, మెడల్ తనకు అందజేశారని తెలిపారు. ఆన్‌లైన్ ఆర్ట్ పోటీలకు సంబంధించి బెస్ట్ అచీవ్‌మెంట్ అవార్డు కూడా తనకు లభించాయని అన్నారు. అనివార్య కారణాలరీత్యా హైదరాబాద్, కోల్‌కతా ప్రాంతాల్లో జరిగిన ఈ రెండు కార్యక్రమాలకు తాను వెళ్లలేకపోయానని, అందుకే నిర్వాహకులు ఆయా అవార్డులను తనకు కొరియర్ ద్వారా పంపించినట్లు తెలిపారు. గిరిజన గీతశిల్పిగా పేరుగాంచిన బొండా జగన్మోహనరావు ఇప్పటికే దాదాపు 200 మేరకు జాతీయ అంతర్జాతీయ అవార్డులను అందుకున్నారు.

ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లో ఉద్యోగాలకు దరఖాస్తులు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఎన్టీఆర్ జిల్లా – అగ్నివీర్ పథకంలో భాగంగా ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి డి.విక్టర్ బాబు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ లో పనిచేసేందుకు కనీసం 50 శాతం మార్కులతో మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, ఇంగ్లిష్ సబ్జెక్టులతో ఇంటర్మీడియట్ (10+2)/ ఇంటర్మీడియట్ (సైన్స్ కాని ఇతర సబ్జెక్టులు)/ ఇంటర్ ఒకేషనల్. లేదా మూడేళ్ల ఇంజినీరింగ్ డిప్లొమా (మెకానికల్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్స్/ ఆటోమొబైల్/కంప్యూటర్ సైన్స్/ఇన్‌స్ట్రుమెంటేషన్ టెక్నాలజీ/ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ)/ తత్సమాన ఉత్తీర్ణత. నిర్దిష్ట శారీరక దారుఢ్య/ వైద్య ప్రమాణాలు కలిగి ఉండాలి అని ఆయన తెలిపారు. ఈ ఉద్యోగాలకు ఆన్లైన్లో http://agnipathvayu.cdac.in లింక్ ద్వారా జూలై 8వ తేదీ నుండి 28 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని అర్హత గల అవివాహిత పురుషులతో పాటు, మహిళా అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. ఎంపిక ప్రక్రియ మూడు విధాలుగా ఉంటుందని ఫేజ్–1(ఆన్‌లైన్ రాత పరీక్ష), ఫేజ్–2(ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్, అడాప్టబిలిటీ టెస్ట్–1, అడాప్టబిలిటీ టెస్ట్–2), ఫేజ్–3 (మెడికల్ ఫిట్‌నెస్ టెస్ట్), ధ్రువపత్రాల పరిశీలన తదితరాల ఆధారంగా ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తారని ఆయన పేర్కొన్నారు.

మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు

ప్రజాశక్తి - తిరువూరు : బాల బాలికలు (మైనర్లు) వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ సత్యనారాయణ హెచ్చరించారు. శనివారం ఆయన సిబ్బందితో కలిసి తిరువూరు పట్టణంలో వాహనాలు తనిఖీ చేసి వాహనదారులకు ట్రాపిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దన్నారు. ట్రాపిక్ రూల్స్ పట్ల వారికి అవగాహన లేక ప్రమాదాలకు కారకులవుతున్నారని ఎస్‌ఐ అన్నారు. ప్రతి వాహనదారుడు తిరువూరు పట్ట ణంలో అమలులో ఉన్న వన్ వే రూల్సును అనుసరిం చాలని, ట్రాఫిక్ నిబంధనలను పాటించని వాహనాలకు జరిమానాలు విధిస్తామని అయన హెచ్చరిచారు.

నేడు మన జై భారత్ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభం





ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మండలం అంబారుపేట గ్రామంలో 65వ నెంబరు జాతీయ రహదారి పక్కన విజయవాడ నుండి హైదరాబాద్ వెళ్లే రూట్ మన జై భారత్ ఫ్యామిలీ రెస్టారెంట్ ఆదివారం ప్రారంభోత్సవానికి ముస్తాబైందని నిర్వాహకులు ఎన్.వీరబాబు తెలిపారు. రెస్టారెంట్ ప్రారంభోత్స వానికి నందిగామ ఎంఎల్‌ఎ తంగిరాల సౌమ్య ముఖ్య అతిథిగా, విశిష్ట అతిథులుగా నందిగామ ఆర్‌డిఒ ఆర్.రవీంద్రరావు, నందిగామ ఎసిపి బి.రవి కిరణ్ హాజరవుతున్నట్లు తెలిపారు. తందూరి బిర్యానీ, మండీ బిర్యానీ, చైనీస్, ఇండియన్ స్పెషల్, మాక్ టైల్, మిల్క్ షేక్, ఐష్ క్రీమ్స్ లభిస్తాయని తెలిపారు. రుచి, శుభ్రత, మన్నికైన, నాణ్యతకు చిరునామా మన జై భారత్ ఫ్యామిలీ రెస్టారెంట్ అని తెలిపారు. విజియన్ ఆర్గానిక్ ఐటమ్స్ మా ప్రత్యేకత అని తెలిపారు. అన్ని రకాల ఫంక్షన్స్, పుట్టిన రోజులు, వివాహ శుభకార్యాలకు వెజ్, నాన్ వెజ్, ఐష్ క్రీమ్స్, మిల్క్ షేక్స్ అందిస్తామని తెలిపారు.

దుర్గమ్మకు ఆషాడం మొదటి సారె సమర్పణ



మొదటి సారె తీసుకువస్తున్న ఆలయ ఇఓ కెఎస్ రామారావు, వైదికులు, సిబ్బంది




ఆకట్టుకున్న కోలాట నృత్యాలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి ఆషాఢ శుద్ధ పాడ్యమి, శనివారం ఉదయం 8.00 గం లకు ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఆలయ వైదిక సిబ్బంది, పరిపాలన సిబ్బంది అందరూ కుటుంబ సభ్యులుతో కలిసి దుర్గమ్మకు ఆషాడం మొదటి సారె సమర్పించారు. ఈ సందర్భంగా కనకదుర్గ నగర్ నుంచి ఊరేగింపుగా విచ్చేయగా ఆలయ కార్యనిర్వాహణాధికారి కె.ఎస్.రామారావు వీరికి మంగళ వాయిద్యాల నడుమ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వీరు అమ్మవారి దర్శనం చేసుకొని, అనంతరం మహామండపం ఆరవ అంతస్తు చేరుకున్నారు. అనంతరం మహామండపం ఆరో అంతస్తులో ఏర్పాటు చేసిన అమ్మవారి ఉత్సవ విగ్రహం వద్ద ఆలయ అర్చకులు పూజలు నిర్వహించి వీరికి ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ, వైదిక సిబ్బంది, పూజలు నిర్వహించి వీరికి ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్థానాచార్యులు, ఆలయ అధికారులు, కార్యనిర్వాహక ఇంజినీర్లు, సహాయ కార్యనిర్వాహణాధికారి వార్లు, అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు కోలాట తృత్యాలు పలువురిని అకట్టుకున్నాయి.

ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2024

ఎంట్రీలకు ఆహ్వానం

ప్రియమైన మిత్రులారా!



ప్రజాశక్తి దిన పత్రిక వ్యవస్థాపక సంపాదకులు మోటూరు హనుమంతరావు స్మృత్యర్థం పాత్రికేయ రంగంలో ఉత్తమ కృషి చేసిన జర్నలిస్టులను సత్కరించేందుకు ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డును నెలకొల్పి రెండు దశాబ్దాలు దాటింది. కోవిడ్ కాలం మినహా ప్రతి యేటా క్రమం తప్పకుండా ఈ పురస్కారాన్ని ప్రజాశక్తి సాహితీ సంస్థ అందజేస్తూ వస్తున్నది. 2024 సంవత్సరానికి ఉత్తమ జర్నలిస్టు అవార్డు కోసం ఎంట్రీలను ఆహ్వానిస్తున్నది. సీనియర్ పాత్రికేయులు తెలకపల్లి రవి అధ్యక్షతన నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం విభాగం అధిపతి ప్రొఫెసర్ జి అనిత, సీనియర్ జర్నలిస్టు నల్లి ధర్మారావుతో కూడిన త్రిసభ్య కమిటీ ఈ ఏడాది అవార్డు కోసం ఏదేని అంశంపై మానవాసక్తికర వార్తా కథనాలను ఎంట్రీలుగా ఆహ్వానించాలని నిర్ణయించింది. 2023 మే 1నుంచి 2024 జూన్ 18వ తేదీ వరకు తెలుగు దిన పత్రికల్లో ప్రచురితమైన మానవాసక్తికర కథనాలను మాత్రమే పంపాలి. ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన జర్నలిస్టులు ఎంట్రీలు పంపవచ్చు. ఎంట్రీతోపాటు ఇది నా సొంత రచన, ఎవరినీ అనుకరించినది కాదు అని స్వీయ ధ్రువీకరణ పత్రం జతచేసి పంపాలి. ఒక వ్యక్తి రెండు కథనాలకు మించి పంపకూడదు. తమ దృష్టికి వచ్చిన ఇతరుల కథనాలను ఎవరైనా సూచించవచ్చు కూడా. ప్రజాశక్తి సంస్థ జర్నలిస్టులు ఈ విభాగంలో పంపనవసరం లేదు. ఎంట్రీలు 2024 జులై 18 నాటికల్లా మాకు అందేట్లు చూడాలి. కవర్‌పై 'ఎం హెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు–2024 కోసం' అని స్పష్టంగా పేర్కొనాలి. ఇ–మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు. అవార్డు విజేతకు 2024 ఆగస్టులో జరిగే ఎంహెచ్ స్మారకోపన్యాస సభలో జ్ఞాపిక, రూ.10 వేలు నగదు ఇచ్చి సముచిత రీతిలో సత్కరించడం జరుగుతుంది.

ఎంట్రీలు పంపాల్సిన చిరునామా

ప్రజాశక్తి సాహితీ సంస్థ,
ప్రజాశక్తి భవనం, అమరారెడ్డి కాలనీ,
తాడేపల్లి, గుంటూరు జిల్లా,
పిన్‌కోడ్–522501, ఇ మెయిల్
అడ్రస్: psmhaward@gmail.com

కార్యదర్శి
(ఎంవిఎస్ శర్మ)
ప్రజాశక్తి సాహితీ సంస్థ